## దానంపల్లి అంగన్‌వాడీలో 'పోషణ పక్వాడ'

**చేర్యాల, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :** మండలంలోని ఆకునూరు సెక్టార్ వైస్ దానంపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చేర్యాల ఐసిడిఎస్ సిడిపివో రమాదేవి పాల్గొని మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలు అనా రోగ్య సమస్యలు తలెత్తకుండా పోషక విలువలు ఉన్న ఆహారాన్ని తీసు కోవాలి సూచించారు. ఆహారంలో క్యారెట్, బీట్రూట్, ఆకుకూరలు, సంత్ర, దానిమ్మ, జామ, బొప్పాయి మొదలగు పండ్లను తీసుకోవాలని వీటి ద్వారా పోషకాహార లోపాన్ని నివారించవచ్చని చెప్పారు. అనంతరం గర్భిణీలకు సీమంతాలు, పిల్లలకు అక్షరాభ్యాసాలు నిర్వహించారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాచకొండ కనకయ్య, ఉప సర్పంచ్ వార్డు సభ్యులు, ఐసిడిఎస్ ఆఫీస్‌సిబ్బంది, సూపర్‌వైజర్ డి.పావని, దానంపల్లి, ఆకునూర్ అంగన్ వాడీ టీచర్లు, జడ్‌పిహెచ్‌ఎస్ హెచ్‌ఎం, పిఎస్ హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, గర్భిణీలు, బాలింతలు, తల్లులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## సంగారెడ్డి జిల్లా నూతన అదనపు ఎస్పీగా చైతన్యరెడ్డి

**సంగారెడ్డి మున్సిపాలిటీ ఏప్రిల్ 22 ప్రభాతవార్త :** సంగారెడ్డి జిల్లా నూతన అదనపు ఎస్పీ (అడ్మిన్)గా చైతన్య రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మర్యాదపూర్వకంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపిఎస్. గారిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. చైతన్యరెడ్డి, ఐపిఎస్., 2022 బ్యాచ్‌కు చెందిన అధికారి. గతంలో కామారెడ్డి జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్)గా విధులు నిర్వహించారు. ప్రస్తుతం సంగారెడ్డి జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్)గా బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారు. సంగారెడ్డి జిల్లా ప్రజల శాంతి భద్రతల పరిరక్షణలో ఏళ్ల వేళల అందుబాటులో ఉంటానని తెలిపారు.



ఎస్పీని కలిసిన, నూతన అదనపు ఎస్పీ



ఆర్టీసి సమ్మెతో ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్న ప్రయాణీకులు

### రోడ్డెక్కని ఆర్టీసి బస్సులు.. ఇబ్బందుల్లో ప్రయాణీకులు

**-ప్రైవేటు వాహనాలను ఆశ్రయించిన ప్రజలు**

**రామచంద్రాపురం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** ఆర్టీసి కార్మికుల రాష్ట్ర జేఏసి పిలుపు మేరకు బుధవారం నిర్వహించిన ఆర్టీసి సమ్మెతో రామచంద్రాపురం పరిధిలోని బీహెచ్‌ఈఎల్ డిపోలోని బస్సు చక్రాలు రోడ్డెక్కక డిపోకే పరిమితమయ్యాయి. ఆర్టీసి సమ్మె నేపథ్యంలో ఎలాంటి గొడవలకు ఆస్కారం లేకుండా రామచంద్రాపురం పోలీసులు బందో బస్తును నిర్వహించారు. ఆర్టీసి బస్సులు కదలకపోవడంతో పటాన్‌చెరు బస్టాండులో ప్రయాణీకులు పడ్డ పాట్లు చెప్పనలవిగా ఉన్నాయి. దూర ప్రాంతాలైన నారాయణఖేడ్, బీదర్ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణీకులు ప్రమాదం అని తెలిసినా ప్రయివేటు వాహనాల్లో ప్రజలు, ఉద్యోగులు, కార్మికులు, నిత్య కూలీలు ప్రయాణించక తప్పలేదు. ఆర్టీసి సమ్మెలను అదనుగా చేసుకుని ప్రయివేటు వాహన చోదకులు అందిన కాడికి ప్రయాణీకుల జేబులకు చిల్లులు వేశారు.

### మహిళాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

**టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి**

**కొండాపూర్ ఏప్రిల్ 22 ప్రభాతవార్త :** మండల పరిధిలోని తెర్పోల్, ఎదురుగూడెం గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ఎన్ఆర్ఈ జీఎస్ నిధులతో మహిళ సమాఖ్య భవన నిర్మాణానికి శంకుస్థాపన నిర్వ హించారు. ఈ భవనాన్ని రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి హాజరై, సర్పంచ్ సతీష్, వార్డు సభ్యులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాం లో గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు కల్పించడం, అభివృద్ధి పనులను వేగంగా పూర్తిచేయడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి చేరేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్య క్రమంలో పంచాయతీ కార్యదర్శి దేశ్‌పాండే సతీష్‌కుమార్, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, మార్కెట్ కమిటీ చైర్మన్ అలవేణి నరసింహారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ప్రభుదాస్, మాజీ సర్పంచ్ నర్సింలు పాల్గొన్నారు.

### నీటి వనరుల పరిరక్షణపై అవగాహన



వర్షపు నీటి బిందువు ఆకారంలో కూర్చున్న విద్యార్థులు

**మర్కుక్, ఏప్రిల్ 22 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని పాములపర్తి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బుధవా రం నీటి సంరక్షణ-నీటి సద్వినియోగం అంశంపై వర్క్‌షాప్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా నీటి విలువ, వృధా వినియోగం నివారణ, భవి ష్యత్ తరలాలకు నీటి వనరుల పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనుసంధానకర్త వి.శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ భూమిపై నీరు సమృద్ధిగా ఉన్నప్పటికీ తాగునీరు చాలా పరిమితంగా మాత్రమే అందుబాటులో ఉందని, అందువల్ల నీటిని జాగ్రత్తగా వినియోగించడం ప్రతిఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఉదయం విద్యార్థులతో జల్ పక్వాడ ప్రతిజ్ఞ చేయించగా, మధ్యాహ్నం వర్షపు నీటి బిందువు ఆకారంలో మానవహారం నిర్వహించారు. ప్రతి ఏడాది వేసవిలో నీటి కొరత ఉంటుంది కాబట్టి ఇప్పటి నుంచే నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని ప్రధానోపాధ్యాయుడు లతీఫ్‌సైదా సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీవిద్య, ఫణీంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

### ఉచితంగా భూసార పరీక్షలు

**చిన్నకోడూరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఆయా గ్రామాల రైతులకు డాక్టర్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా భూసార పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని సంస్థ ప్రతినిధి గాజుల మోహన్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రైతులు తమ పొలంలో మట్టి నమునాల పరీక్షించుకుంటే మట్టిలో ఉన్న పోషక విలువలు తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. భూసార పరీక్షలు అనంతరం రైతులందరికీ సాయిలు హెల్త్ కార్డులు అందజేయడం జరుగుతుంద న్నారు. ఎరువుల వినియోగం తగ్గించాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు తిరుపతిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

### ఆర్టీసీ కార్మికుల సమ్మెకు సిపిఎం మద్దతు

**సంగారెడ్డి మున్సిపాలిటీ, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** ఆర్టీసీ కార్మికుల సమ్మె పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలనీ, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అన్నారు. బుధ వారం సంగారెడ్డిలో ఆర్టీసీ డిపో వద్ద వారి సమ్మెకు సీపీఎం ఆధ్వర్యంలో మద్దతు తెలిపి జయరాజు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈ రోజు నుండి రాష్ట్ర వ్యాప్తంగా సాగుతున్న సమ్మెకు సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా కమిటీ మద్దతు ప్రకటిస్తున్నదన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్య దర్శి వర్గ సభ్యులు మానిక్, జిల్లా కమిటీ సభ్యులు కృష్ణ, నాయకులు రమేష్‌గౌడ్, సతీష్, రాజేష్, లక్ష్మణ్, ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు.



ఆర్టీసీ కార్మికుల సమ్మెలో మాట్లాడుతున్న జయరాజు



సిద్దిపేట ఆర్టీసి డిపో ఎదుట ఆందోళన చేస్తున్న కార్మికులు



హుస్నాబాద్‌లో ఆర్టీసీ కార్మికులకు నచ్చచెబుతున్న పోలీసులు

# కార్మికుల సమ్మెతో కదలని బస్సు చక్రాలు

**డిపోలకే పరిమితమైన ఆర్టీసీ బస్సులు... ప్రయాణీకులకు తప్పని తిప్పలు.. డిపోల ఎదుట కార్మికుల ఆందోళనలు**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆర్టీసి రక్షణ, సమస్యల సాధన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకై ఆర్టీసి కార్మి కులు బుధవారం జిల్లా వ్యాప్తంగా చేపట్టిన సమ్మె తో బస్సు చక్రాలు కదలక డిపోలకే పరిమితమ య్యాయి. సిద్దిపేట జిల్లాలోని సిద్దిపేట, హుస్నా బాద్, గజ్వేల్-ప్రజ్ఞాపూర్, దుబ్బాక డిపోలలో ఆర్టీసి కార్మికులు మంగళవారం అర్ధరాత్రి నుంచి ఆర్టీసి జెఎసి పిలుపు మేరకు సమ్మెకు దిగారు. ఆయా డిపోలఎదుట కార్మికులు బైటాయించి ఆందోళనలు చేపట్టారు. బస్సు చక్రాలు కదలకపోవడంతో ప్రయా ణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆడప దడప అద్దె, ఎలక్ట్రిక్ బస్సులు నడిచినప్పటికీ ప్రయా ణీకుల ఇబ్బందులు మాత్రం తప్పలేదు. ఆర్టీసి బస్సులు డిపోలకే పరిమితం కావడంతో నిత్యం ప్రయాణీకులతో కళకళలాడే బస్టాండ్లు నిర్మానుష్యం గా కనిపించాయి. విధిలేని పరిస్థితుల్లో ప్రయా ణీకులు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించి గమ్య స్థానాలకు చేరుకోవాల్సిన పరిస్థితులు దాపురిం చాయి. జిల్లాలోని ఆయా డిపోవల వద్ద సమ్మె సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆర్టీసి ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయా లని, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ట్రేడ్ యూనియన్లపై అంక్షలు ఎత్తివేసి గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని, రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు చెల్లించాలని కార్మికులు డిమాండ్ చేశారు.

**హుస్నాబాద్‌లో...**

**హుస్నాబాద్ రూరల్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త** రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ కార్మికుల జేఏసీ ఇచ్చిన సమ్మె పిలుపు నేపథ్యంలో హుస్నాబాద్ ఆర్టీసీ డిపోలో బుధవారం కార్మికులు సమ్మెలో పాల్గొ న్నారు. సమ్మెకు మద్దతుగా కార్మికులు విధులను బహిష్కరించి డిపో ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. దీంతో మొత్తం 63 బస్సులు డిపోకే పరిమితమయ్యాయి. రద్దీగా ఉండే బస్ స్టేషన్ బస్సులు లేకపోవడంతో వెలవెలబోయింది. ప్రయాణికులు గమ్యస్థానాలకు చేరుకునేందుకు ప్రైవేట్ వాహనాలు, ఆటోలు, ఇతర రవాణా సౌక ర్యాలను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. సమ్మె నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు డిపో పరిసరాల్లో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. పరిస్థితిని పోలీసులు నిశితంగా గమనిస్తూ భద్రతా చర్యలు చేపట్టారు. ఇక సమ్మెకు సంబంధించిన డిమాండ్ల పై ప్రభుత్వం స్పందించాలని కార్మికులు కోరుతూ తమ నిరసనను కొనసాగించారు. సమ్మె కారణంగా రవాణా సేవలు నిలిచిపోవడంతో ప్రజలు, విద్యా ర్థులు,ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రభు త్వం త్వరగా చర్చలు జరిపి సమస్యకు పరిష్కారం చూపించాలని ప్రయాణికులు, ప్రజలు ఆశిస్తున్నారు.

# ఆకునూరు గ్రామాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

**సిద్దిపేట సిపి రష్మీ పెరుమాళ్**




మాట్లాడుతున్న సీపి రష్మీ పెరుమాళ్

**చేర్యాల, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :** ఆకునూరు గ్రామాన్ని మిగతా గ్రామాలవారు ఆదర్శంగా తీసు కోవాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీపెరుమాళ్ అన్నారు.బుధవారం చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలో సీసీ కెమెరాలను ఆమె ప్రారంభించారు. అంతకుముందు మహిళలు కోలాటాలు ఆడుతూ, ఒగ్గు కళాకారుల నృత్యాలు డప్పుచప్పుళ్లతో, పూలు చల్లుతూ సీపికి ఘనంగా స్వాగతం పలికారు. అనం తరం ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన 'మన పోలీస్ మన ఊరు'పై అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ప్రజలు, దాతలు ముందుకొచ్చి సిసికెమెరాలు ఏర్పాటు చేసు కుంటే నేరాలను నియంత్రించవచ్చన్నారు. అలాగే పోలీసుల, ప్రజల మధ్య స్నేహభావం ఉండాలనే ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగు తుందని తెలిపారు. ఎక్కడా చట్ట వ్యతిరేక కార్య క్రమాలకు తావివ్వకూడదని చెప్పారు. రోడ్డు భద్రత నియమాలు, సైబర్ క్రైమ్స్, అన్‌లైన్‌గేమ్స్, మత్తు పదార్థాలవల్ల జరిగే అనర్థాలపై వివిధ కార్యక్ర మాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిం చారు.చిన్నారుల ఆటపాటలు, బుర్రకథ, సాంస్కృ తిక సారధి కళా బృందం, ఒగ్గు కళాకారులు నిర్వహించిన అవగాహన కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ప్రజలు,దాతల సహాయంతో ఇంత మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు సర్పంచ్ కొమ్ము రవితోపాటు పాలక వర్గాన్ని పోలీ సులు, పలువురు అభినందించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసిపి అడ్మిన్ కుషాల్కర్, అడిషనల్ డిసిపి ఎఆర్ సుభాష్ చంద్ర బోస్, హుస్నాబాద్ ఏసిపి సదానందం, సిఐ రమేష్ నాయక్, ఎస్సై అపూర్వరెడ్డి, ఉప సర్పంచ్ కదారి పల్లవి భాస్కర్, వార్డుసభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

**పదవ తరగతి సెంటర్‌ను పునః ప్రారంభించాలి**

**సర్పంచ్ కొమ్ము రవి**

కొన్నెళ్ల క్రితం పదవ తరగతి పబ్లిక్ ఎగ్జామి నేషన్ సెంటర్ గ్రామంలో ఉండేదని కాని కొన్ని కారణాల వల్ల నిలిపివేశారు. మళ్లీ మీ సహకారం తో కలెక్టర్‌ను కలిసి పదవతరగతి సెంటర్‌ను పునః ప్రారంభించేందుకు కృషిచేయాలని పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్‌ను సర్పంచ్ కొమ్మురవి కోరారు.

### ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి : జిల్లా కలెక్టర్ హైమావతి

**చేర్యాల, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :** వరి కోతలు కోయగానే వ్యవసాయ క్షేత్రాల వద్దే తేమశాతం వచ్చేవరకు ఆరబెట్టుకుని కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావాలని సిద్దిపేటజిల్లా కలెక్టర్ కె.హైమావతి రైతులకు సూచించారు. బుధ వారం తాడూరు,చిట్యాల గ్రామాల్లో పర్యటించి కొనుగోలు కేంద్రాలను పరిశీ లించారు. అకాల వర్షాలు పడే విధంగా ఉన్నందున వరి ధాన్యం తేమ శాతం రాగానే వెంటనే లోడ్ చేయాలని సంబంధిత అధికారులకు అదేశించారు. కేంద్రాల్లో గన్ని బ్యాగ్‌లు,తేమ శాతం కొలిచే యంత్రాలు,కంతాల,పాడి క్లీనర్లు, వేసవి కాలం దృష్టా కుండలో తాగునీటి వసతి,అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా టార్ఫలిన్ షీట్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు.అకాల వర్షాలు కురిసే విధంగా ఉన్నాయని రాత్రి వేళల్లో ధాన్యం పైన టర్పాలిన్ కవర్లు తప్పనిసరిగా కప్పి ఉంచాలని రైతులకు తెలిపారు.



రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ హైమావతి

# ఎప్పటికీ న్యాయమే గెలుస్తుంది

**కాళేశ్వరం ప్రాజెక్టుపై హైకోర్టు తీర్పుతో నిరూపణ.. మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు**

**సిద్దిపేట రూరల్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్‌నాయకులు చాలా కుట్రలు చేస్తున్నారని...ఈ క్రమంలో బుధవారం హైకోర్టు చెంప చెళ్లుమనిపించిందని..ఇప్పటికైనా బుద్దివస్తే బాగుటుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. నారాయణరావు పేట మండల పరిధిలోని గోపులాపూర్ ఎదుల్లా వాడలో జరిగిన పెద్దమ్మ దేవాలయ ఉత్సవాలలో బుధవారం ఆయన పాల్గొన్ని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ హైకోర్టు తీర్పుతో ఎప్పటికి న్యాయమే గెలుస్తుందని నిరూపణ జరిగిందన్నారు. తప్పుడు రాజకీయాలకు కాంగ్రెస్ శ్రీకారం చుట్టిందని... ప్రజలు తిప్పికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయ న్నారు. కెసిఆర్ తీసుకొచ్చిన రైతుబంధు నాశనం చేశారని పేర్కొన్నారు. రైతులకు కరెంట్ దిక్కు లేదు దళితులను పట్టించుకునే నాథుడు లేడన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి ఎంతసేపు ప్యూచర్‌సిటి అంటూ కల్లబొల్లి మాటలు చెబుతూ కాలం గడుపుతున్నా రని తెలిపారు. పెద్దమ్మ దయ, మాంకాలమ్మ ఆశీర్వదంతో బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చితీరు తుందని పేర్కొన్నారు. బిఆర్ఎస్ అధికారంలోకి రాగానే రైతులు, దళితులు, పేదలు ఈ దగా ప్రభుత్వంలో కోల్పోయిన ప్రతి ఒక్కటి తిరిగి అందజేస్తామన్నారు.



మాట్లాడుతున్న హరీష్‌రావు

**కాళేశ్వరం నీళ్లతో ఎటు చూసినా పచ్చని పంట పొలాలు**

కాళేశ్వరం నీళ్లతో ఎటు చూసినా పచ్చని పంట పొలాలు దర్శనమిస్తున్నాయని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని మిట్టపల్లి గ్రామంలో నిర్వహించిన రేణుక ఎల్లమ్మ కళ్యాణోత్సవంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. పదేళ్లలో మిట్టపల్లి దేశానికే ఆదర్శం గా నిలిచిందన్నారు.

రేణుకఎల్లమ్మ దీవెనతో అన్నింటా మంచి జరగా లన్నారు. అమ్మవారి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. అమ్మవారి ఉత్సవాలకు రూ. 50 వేల విరాళం అందించారు. ఆయా కార్య క్రమాల్లో సుడా మాజీ చైర్మన్ మారెడ్డి రవీందర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతి నిధులు, నాయకులు శ్రీహరియాదవ్, జాప శ్రీకాంత్ రెడ్డి, పయ్యావుల రాములుయాదవ్ పాల్గొన్నారు.




ఏవోకు జ్ఞాపికను అందజేస్తున్న జిల్లా ఎస్పీ వారితోష్ పంకజ్

### విధి నిర్వహణలో బదిలీలు సహజం

**సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**

**సంగారెడ్డి మున్సిపాలిటీ ఏప్రిల్ 22 ప్రభాతవార్త :** జిల్లా పోలీస్ కార్యా లయం(డిపిఓ)లో అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా విధులు నిర్వహించి, హైదరాబాద్ సిటీ కమిషనరేట్ అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా బదిలీపై వెళ్తున్న ఇ.కళ్యాణి, ఎఓ ను సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, బుధవారం ఘనంగా వీడ్కోలు పలికారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన వీడ్కోలు సమావేశం లో ఎఓను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఉద్యోగ జీవితంలో బదిలీలు సహజమన్నారు. గడిచిన మూడు సంవత్సరాలుగా జిల్లా పోలీస్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ, పోలీస్ రిక్రూట్మెంట్, కొత్త కానిస్టేబుల్స్ రిపోర్ట్ చేసిన మొదటి నెలలోనే వేత నం అందేలా సమర్థవంతంగా పనిచేసారని కొనియాడారు. జ్ఞాపికను అంద జేశారు. ఎఓ కళ్యాణి మాట్లాడుతూ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించ డానికి డిపిఓ సిబ్బంది సహకారమే కారణమన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ చైతన్యరెడ్డి, ఎఓ పద్మావతి, ఎఆర్ డిఎస్పీ నరేందర్, ఇన్‌స్పెక్టర్లు రమేష్, కిరణ్‌కుమార్, లాలూ నాయక్, నాగేశ్వర్ రావు, సూపరింటెండెంట్లు అశోక్, మోహనప్ప, డి.పి.ఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### కాళేశ్వరంపై హైకోర్టు తీర్పు హర్షణీయం: ఎమ్మెల్యే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**సంగారెడ్డి మున్సిపాలిటీ, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టు విచారణ కమిషన్ వ్యవహారంపై తెలంగాణ హైకోర్టు వెలువరించిన తీర్పు పట్ల సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన సంగారెడ్డిలో మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టుపై హైకోర్టు ఇచ్చిన తీర్పు సత్యం, ధర్మం పక్షాన నిలిచిందని, ఇది బీఆర్ఎస్ పార్టీకి, తెలంగాణ రైతాం గానికి దక్కిన నైతిక విజయం అన్నారు. తెలంగాణ జలప్రదాత కేసీఆర్, ప్రాజెక్టు నిర్మాణం కోసం అహర్నిశలు శ్రమించిన మాజీ మంత్రి హరీశ్ రావు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు .కేవలం రాజకీయ కక్షసాధింపుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఘోష్ కమిషన్ వ్యాఖ్యలు చెల్లవని కోర్టు తేల్చిచెప్పడం కాంగ్రెస్ ప్రభుత్వానికి గట్టి చెంపపెట్టు. ప్రాథమిక హక్కులను ఉల్లంఘించి సాగించిన విచారణ కేవలం రాజకీయ డ్రామా అని స్పష్టమైందని అన్నారు.కేవలం రెండు పిల్లర్లకు చిన్న రిపేర్లు చేస్తే సరిపోయే దానికి.. కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తం కూలిపోయిందని, అవినీతి జరిగిందని ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి చేసిన దుష్ప్రచారం, రాజకీయ కుట్రలు ఈ తీర్పుతో ప్రజల ముందు బట్టబయలయ్యాయని గుర్తు చేశారు.హైకోర్టు తీర్పు తర్వాత అయినా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్లు తెరవాలి. ఇకనైనా ఈ కక్షసాధింపులు, రాజకీయ డ్రామాలు కట్టిపెట్టి.. వెంటనే ఆ పిల్లర్లకు మరమ్మతులు పూర్తి చేసి తెలంగాణ రైతుల ప్రయోజనాలను కాపాడాలని సూచించారు.

### ఉపాధ్యాయులను పనిచేసే ప్రాంతంలోనే సెన్సెస్ డ్యూటీలు వేయాలి

**సంగారెడ్డి మున్సిపాలిటీ, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** ఉపాధ్యాయులను పనిచేసే ప్రాంతంలోనే సెన్సెస్ డ్యూటీలు వేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బుధవారం ముఖ్య ప్రాణాళికాధికారి (సిపిఓ) కు వినతిపత్రాన్ని అందజేశారు. ఉపాధ్యాయులు ఎక్కడ పనిచేస్తున్నారో అదే ప్రాంతంలో సెన్సెస్ సూపర్‌వైజర్,ఎన్యుమరేటర్ విధులు కేటాయించాలి కానీ జిల్లాలోని కొన్ని మండలాల్లో మున్సిపల్ ప్రాంతాలలో పనిచేసే ప్రాంతం కాకుండా వేరేవార్డులో డ్యూటీలు కేటాయించారని అన్నారు. వినతిపత్రం అంద జేసినవారిలో జిల్లా అధ్యక్షులు సోమశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి అను ముల రాంచందర్, జిల్లా ఉపాధ్యక్షులు నాసర్ పటేల్ ఉన్నారు.

### ఎమ్మెల్యే జిఎంఆర్‌ను పరామర్శించిన ఎంపి ఈటల

**పటాన్‌చెరు, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :** హైదరాబాద్‌లోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డిని మాజీ మంత్రి, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ బుధవారం పరామర్శిం చారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కున్నారు. భగవంతుని కృపతో త్వరగా కోలుకుని మళ్లీ ప్రజాసేవలోకి రావాలని ఆకాంక్షించారు.



అస్వస్థకుగురైన జి.మహిపాల్‌రెడ్డిని పరామర్శిస్తున్న ఎంపిరాజేందర్

### బావిలో పడి వివాహిత మృతి

**మనూర్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** బావిలో పడి వివాహిత మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని రానాపూర్ గ్రామ శివారులో చోటు చేసు కుంది. ఎస్ఐ కోటేశ్వరరావు కథనం ప్రకారం...రానాపూర్ గ్రామానికి చెందిన గంతల బసప్ప భార్య అంబవ్వ(41) ఈ నెల 21వ తేదీ రాత్రి గొడవపడ్డార న్నారు. 22వ తేదీ ఉదయం అంబవ్వ కుమారుడు శివకుమార్‌తోకలిసి పొలం వద్దకు వెళ్లి బావిలో పడి మృతి చెందిందన్నారు. తల్లి కనిపించకపోవడంతో అటుగా ఉన్న రామప్ప వ్యవసాయ బావిలో నీటిలో పడిఉన్నట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశాడని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కోటేశ్వరరావు వివరించారు.

## ఘనంగా పెద్దమ్మతల్లి ఆలయ వార్షికోత్సవాలు

**-పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షులు వాల్‌దాస్ రాధామల్లేష్‌గౌడ్**

**నర్సాపూర్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
నర్సాపూర్ మండలపరిధిలోని కొండాపూర్‌గ్రామంలో పెద్దమ్మతల్లి దేవాలయ అష్టమవార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవాలకు ముఖ్యఅతిథులుగా మెదక్‌జిల్లా బిజెపిఅధ్యక్షులు వాల్‌దాస్ రాధామల్లేష్‌గౌడ్ పాల్గొని అమ్మవారిదర్శనం చేసుకొని ప్రత్యేకపూజలు చేశారు. కార్యక్రమంలో నర్సాపూర్ మండల అధ్యక్షులు నీలి నాగేష్, కొండాపూర్ బూత్ అధ్యక్షులు శ్యామ్, ఉపసర్పంచి భాస్కర్, శక్తి కేంద్రం ఇంచార్జ్ శెట్టి, మహేందర్, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## కుర్తివాడ పాఠశాలలో సరస్వతీమాత విగ్రహావిష్కరణ

**పాపన్నపేట, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని కుర్తివాడ పాఠశాల ఆవరణలో సరస్వతీమాత విగ్రహావిష్కరణ చేశారు. ప్రధానోపాధ్యాయులు మేగ్యానాయక్ ఆర్థికసహాయంతో విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ నెలలో ఆయన పదవీ విరమణ చేయనున్నందున ఈవిగ్రహాన్ని ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో ఎంఈఓ ప్రతాప్‌రెడ్డి, సర్పంచి శ్రీధర్, నాయకులు రమేష్‌గౌడ్, పుట్టి కిరణ్, కొత్తూరి శ్రీనివాస్, అనిల్, యేసయ్య తదితరులు పాల్గొన్నారు. వేద పండితులు రమేష్ ఆధ్వర్యంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు.

## రోడ్లపై ధాన్యం ఆరబోయవద్దు

**-రామాయంపేట తహసీల్దార్ రజనీకుమారి హెచ్చరిక**

**రామాయంపేట, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
రహదారులపై ధాన్యం ఆరబోసే అలవాటు ప్రమాదాలకు దారితీస్తోందని తహసీల్దార్ రజనీకుమారి తీవ్ర ఆందోళన వ్యక్తంచేశారు. వాహనదారుల ప్రాణాలను సైతం ప్రమాదంలోకి నెట్టే ఈచర్యలను రైతులు తక్షణమే నిలిపివేయాలని ఆమె సూచించారు. రైతులు అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకోవాలని కోరారు. రైతులు తమ కల్లాల వద్ద లేదా ఖాళీ ప్రదేశాల్లో టార్పాలిన్లు పరచి ధాన్యాన్ని ఆరబెట్టాలని, పూర్తిగా ఎండిన తర్వాత మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తరలించాలని సూచించారు. రహదారులపై ధాన్యం ఆరబెట్టడం చట్టవిరుద్ధమని, ఇది ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించడమే కాకుండా ప్రమాదాలకు కారణమవుతుందని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ స్పష్టం చేశారు.

## ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో ఎమ్మెల్యే



ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**మనూర్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని పుల్‌కుర్తి గ్రామంలో ర్యాకల ప్రేమలమ్మ, మాణికయ్య దంపతులు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. గృహప్రవేశ కార్యక్రమనికి ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి హాజరైన కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజీవరెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచులు కె.దిగంబర్‌రెడ్డి, గంపల సిద్దారెడ్డి, బిరదర్ దత్తు, తుకారం, మాజీ ఎంపిటిసి సభ్యులు పోతుల సంగారెడ్డి, నర్సింలు, నాయకులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**-నర్సాపూర్ మున్సిపల్ వైస్‌చైర్మన్ వనముల బుచ్చేష్‌యాదవ్**

**నర్సాపూర్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
ఆర్టీసీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ వనముల బుచ్చేష్‌యాదవ్ అన్నారు. బుధవారం నర్సాపూర్ పట్టణంలోని ఆర్టీసీ డిపో ముందు ఆర్టీసీ కార్మికులు చేపడుతున్న సమ్మె స్థలానికి నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ బుచ్చేష్ యాదవ్‌తో పాటు బిజెపి నాయకులు చేరుకొని సమ్మె చేస్తున్న కార్మికులకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ బుచ్చేష్ యాదవ్‌తోపాటు, బిజెపి జిల్లా నాయకులు మాజీకౌన్సిలర్ గోడ రాజేందర్, కౌన్సిలర్లు శ్రీకాంత్, నిరంజన్‌దాస్, నాయకులు రమణారావు, గుండం శంకర్, మండల అధ్యక్షులు నీలి నాగేష్, పట్టణ ప్రధాన కార్యదర్శులు బోర్వెల్ రామ్‌రెడ్డి, సంఘసాని రాజు, ఓంకార్‌గుప్తా, ఆర్టీసీ కార్మికులు వెంకటేష్‌గౌడ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్

**అల్లాదుర్గం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
మండలకేంద్రమైన అల్లాదుర్గంలో గ్రామానికి చెందిన ఆకుల గోపాల్ నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంట్లో గృహప్రవేశ కార్యక్రమం బుధవారం జరుపుకున్నారు. ఈకార్యక్రమానికి వట్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల లక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరై ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించి లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఓ చంద్రశేఖర్, డిఈ ప్రసన్న, ఎఈ అక్రమ్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు శేషారెడ్డి, ఎపిఓ గంగారాం, పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

## నారాయణఖేడ్ డిపో జెఎసి కమిటీ ఎన్నిక

**నారాయణఖేడ్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
22వ తారీకు నుంచి రాష్ట్ర జెఏసి తలపెట్టిన సమ్మెను విజయవంతం చేయడానికి నారాయణఖేడ్ డిపో జెఏసి కమిటీని బుధవారం ఎన్నుకోవడం జరిగింది. చైర్మన్‌గా కె.నెహ్రూ, వైస్ చైర్మన్‌గా బిఎస్‌రెడ్డి, కన్వీనర్‌గా ఎం రాజు, కోకన్వీనర్లు ఎం.అనిల్‌కుమార్, యు.అమృతి, చీఫ్ అడ్వైజర్స్‌గా బి.బీరయ్య, కిషన్‌ప్రసాద్, జెఏసి మెంబర్లు కాశీరాం, గోపాల్, సంగీత. ఈ కమిటీని అందరు కార్మికుల సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది.

## ఖాంజమాల్‌పూర్‌లో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం

**-పాల్గొన్న కాంగ్రెస్ నేతలు**



ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో కాంగ్రెస్ నేతలు

**మొగుడంపల్లి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని ఖాంజమాల్‌పూర్‌లో నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొని గృహ ప్రవేశం చేశారు. కార్యక్రమంలో సర్పంచి పట్లోళ్ల బ్రహ్మానందరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మక్సూద్ తదితరులు పాల్గొన్నారు. అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేస్తోందని, పేదల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చుతోందని మక్సూర్, బ్రహ్మానందరెడ్డిలు అన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన తహసీల్దార్ అశోక్

**కొండాపూర్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
మండల కేంద్రం కొండాపూర్‌లో సర్పంచి మాస్క్ స్రవంతి అమరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం సమీపంలో, అలాగే బస్ స్టాప్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బుధవారం స్థానిక తహసీల్దార్ బి.అశోక్, ఎంపిడివో వేణుగోపాల్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ అశోక్ మాట్లాడుతూ, ప్రస్తుత ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకుని ఈ చలివేంద్రం ఏర్పాటుచేయడం ఎంతో అవసరమని, కార్యాలయానికి వచ్చే ప్రజలకు, పాదచారులకు ఇది ఉపశమనం కలిగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సిబ్బంది, ఉపసర్పంచి, సిహెచ్ రాజు, వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ సమ్మెతో ప్రజారవాణా అస్తవ్యస్తం

**-ప్రైవేటు వాహనదారులు ప్రయాణికుల నుండి అధిక చార్జీలు వసూల్**
**-మా సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం**
**-ఆర్టీసీ కార్మికుల డిమాండ్**
**-నర్సాపూర్ బస్ డిపోలో నిలచిన ఆర్టీసీ బస్సులు**



నర్సాపూర్ ఆర్టీసి బస్ డిపో ముందు సమ్మె చేస్తున్న ఆర్టీసీ కార్మికులు తదితరులు

**నర్సాపూర్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
ప్రభుత్వంతో ఆర్టీసీ కార్మికుల చర్చలు విఫలం కావడంతో నర్సాపూర్‌లో ఆర్టీసీ కార్మికుల సమ్మె ఉధృతమైంది. ఈమేరకు ఆర్టీసీ కార్మికులు సమస్యలు పరిష్కరించేంతవరకు సమ్మె కొనసాగిస్తామని నర్సాపూర్ బస్‌డిపో ముందర భీష్మించుకు కూర్చున్నారు. నర్సాపూర్ ఆర్టీసీ బస్‌డిపోలో 112 మంది కార్మికులు ఆందోళనకు దిగి సమ్మెను మరింత తీవ్రతరం చేశారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలంటూ ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగగా, నర్సాపూర్ బస్ డిపోలో మొత్తం 35బస్సులు నిలిచిపోయాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డిమాండ్ల పరిష్కారం కోసం కార్మికులు బస్‌డిపో ముందు ధర్నా నిర్వహిస్తూ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేకపోతే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని ఆర్టీసీ కార్మికులు హెచ్చరిస్తున్నారు.

**ప్రైవేటువాహనాల్లో ప్రయాణికులకు అధికచార్జీలు..**
ఆర్టీసీ కార్మికులు సమ్మెబాట పట్టి సమ్మెను ఉధృతం చేస్తున్న తరుణంలో ఇదే అదనుగా భావించిన ప్రైవేటు వాహనాల యజమానులు ప్రయాణికులకు చుక్కలు చూపిస్తున్నారు. డబల్‌చార్జీలు ప్రయాణికుల దగ్గర వసూలు చేస్తున్నారు. ఈమేరకు ప్రతినిత్యం నర్సాపూర్ నుండి హైదరాబాద్‌కి వివిధ పనుల మీద వెళ్లే ప్రయాణికులు వేలల్లో ఉంటారు. నర్సాపూర్, హైదరాబాద్‌కి దగ్గరగా ఉండడంతో ఇక్కడి నుండి వ్యాపారనిమిత్తం వెళ్లేవారు మాత్రం చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆర్టీసీ సంఘ కార్మికుల సమ్మె కారణంగా ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్కూలుకు వెళ్లే విద్యార్థులకు కాని, ఉద్యోగం చేసే మహిళలు కాని, పురుషులు కాని చాలా అవస్థలు పడుతున్నారు. కాగా కొంతమంది ప్రయాణికులకు సమ్మె కారణంగా బస్సులు రావని తెలియకపోవడంతో బస్టాండ్లలో బస్సుల కోసం వేచి చూస్తున్నారు. నర్సాపూర్ బస్‌డిపో దగ్గర ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. ఈసందర్భంగా తూప్రాన్ డిఎస్పీ శ్రీధర్‌గౌడ్ ఆర్టీసీ కార్మికులు సమ్మెను శాంతియుతంగా నిర్వహించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆర్టీసి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రతిష్ఠా మహోత్సవాలు



ముస్తాబవుతున్న అంగడిపేట ఆంజనేయస్వామి దేవాలయం

**గజ్వేల్ టౌన్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
ప్రస్తుతం గజ్వేల్‌గా పిలువబడుతున్న నాటి గజవెల్లిగ్రామంలో అతిపురాతన దేవాలయమైన అంగడిపేట ఆంజనేయస్వామి దేవాలయం ఎంతో ప్రసిద్ధి గాంచినది. ఈ ఆలయప్రాంగణంలో భక్తుల సహకారంతో నూతనంగా మరకతలింగేశ్వర శివపంచాయతన సహిత నవగ్రహ యంత్రప్రతిష్ఠ, విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలను నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని ఆలయ కమిటీ భక్త బృందం తెలిపింది. ఈనెల 29వ తేదీ నుండి మే 1వ తేదీ వరకు ఈ ప్రతిష్ఠా మహోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని, ప్రతిరోజు మధ్యాహ్నం 1గంటకు భక్తులకు మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాలకు భక్తులు పెద్దసంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కాగలరని తెలిపారు.

## కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

**నార్సింగి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
నార్సింగి మండలంలోని శంకాపూర్ గ్రామంలో ఎఫ్‌పిసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం సర్పంచి సంతోష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోకుండా, ప్రభుత్వం కల్పించిన మద్దతుధరకే ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి భరత్ కుమార్, ఉపసర్పంచి మహేష్, వార్డుసభ్యులు, గ్రామరైతులు పాల్గొన్నారు.

## ఆరెగూడెంలో మహిళాసమైక్య భవన నిర్మాణం

**వెల్దుర్తి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
మండలంలోని ఆరెగూడెం గ్రామపంచాయతీ పరిధిలో బుధవారం నూతన మహిళాసమైక్య భవననిర్మాణానికి స్థానికసర్పంచి చైతన్యహనుమంత్‌రెడ్డి భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచి దుర్గయ్య, మాజీ సర్పంచి శేఖర్, అశోక్, వార్డుసభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## కొత్త బోరుబావులతో ఉపశమనం

**కొల్చారం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
కొల్చారం మండల కేంద్రంలో గ్రామప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యకు పరిష్కారం లభించింది. గ్రామంలోని ఒకటోవార్డు, ఐదోవార్డుల్లో నెలకొన్న నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకొని గ్రామసర్పంచి దేవన్నగారి శేఖర్, పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో కొత్త బోరుబావులను తవ్వించారు. బుధవారం ఈ బోరుబావుల్లో ఏర్పాటుచేసిన సింగిల్‌ఫేజ్ మోటార్లను నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి కొబ్బరి కాయ కొట్టి స్విచ్ ఆన్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మల్లేశంగౌడ్, యూత్ అధ్యక్షుడు అల్లి చందు, మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ అక్రమ్, నాయకులు గోవర్ధన్, బండి మల్లేశం, గోండ కృష్ణ, నాయిని వెంకట నరసింహులు, చౌరిగారి సంతు, అల్లె ఏసమ్మ, చౌరిగారి నర్సింలు, నాగయ్య, ఆశన్నగారి శ్రీశైలం, ఫయాజ్ పాషా, నాయిని రాయన్న, నింగొళ్ల బానయ్య, చౌరిగారి ఆంజనేయులు, చింతల బానయ్య, వార్డుసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గౌరారంలో బడిబాట కార్యక్రమం



బడిబాట ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

**వర్గల్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని గౌరారం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అందరూ కలిసి ప్రజాపాలనలో భాగంగా బుధవారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరు కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించడంతోపాటు గ్రామకూడలిలో మానవ హారాన్ని ఏర్పాటుచేసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయాపాఠశాలల ప్రధానోపాధ్యాయులు సబిత, స్వరూపరాణిలు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతోపాటు రుచికరమైన ఆహారాన్ని అందించడం జరుగుతుందని, అలాగే ఉచిత పుస్తకాలు, దుస్తులు, నోటుపుస్తకాలు అందిస్తామని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన జరుగుతుందని, గ్రామంలోని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి, పంచాయతీ కార్యదర్శి, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేషన్ వేడుకలు పిల్లల్లో ఆత్మవిశ్వాసం, పోటీతత్వాన్ని పెంపొందిస్తాయి



ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పురస్కారాలు అందజేస్తున్న దృశ్యం

**హుస్నాబాద్ రూరల్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
హుస్నాబాద్ పట్టణంలోని హనుమాన్‌నగర్‌లోని ఆల్ఫోర్స్ హైస్కూల్‌లో యుకెజి విద్యార్థుల గ్రాడ్యుయేషన్‌డేను గ్రాడ్యుయేషన్ కార్నివల్ పేరుతో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల ప్రతినిధి డాక్టర్.వి.నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ చిన్నారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. పేర్కొన్నారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నీటి వనరుల వద్ద హెచ్చరిక ఫ్లెక్సీల ఏర్పాటు



నీటి వనరుల వద్ద హెచ్చరిక ఫ్లెక్సీని ఏర్పాటు చేసిన దృశ్యం

**బెజ్జంకి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
వేసవి సెలవులు ప్రారంభమవుతున్న నేపథ్యంలో చిన్న పిల్లల భద్రతను దృష్టిలో పెట్టుకొని ఎస్ఐ బోయిని సౌజన్య ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పరిధిలోని చెరువులు, బావులు, కుంటలు వంటి నీటి వనరుల వద్ద హెచ్చరిక బోర్డులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ప్రజలకు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. తల్లిదండ్రులు వేసవి సెలవుల దృష్ట్యా పల్లీలు, ఈతకొట్టడం లేదా ఆటలపేరుతో ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందన్నారు. తల్లిదండ్రులు తమపిల్లలను ఇటువంటి ప్రదేశాలకు వెళ్లకుండా చూడాలన్నారు. అవసరమైనచోట కంచెలు, ప్రమాద సూచికలు ఏర్పాటు చేస్తామని అత్యవసర పరిస్థితుల్లో వెంటనే సమీప పోలీసు స్టేషన్‌కు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పండించిన ప్రతిగింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**తొగుట, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
మండలంలోని పలు గ్రామాలలో బుధవారం దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి ధాన్యం కొనుగోలుకేంద్రాలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించకుండా ధాన్యం కొనుగోలుకేంద్రాలలో విక్రయించి మద్దతుధరను పొందాలన్నారు. రైతు పండించిన ప్రతిగింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రైతుసంక్షేమం ధ్యేయంతోనే రేవంత్‌రెడ్డి సర్కార్ ముందుకు సాగుతుందన్నారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ చెరుకు విజయ్‌రెడ్డి(అమర్), ఆత్మకమిటీ చైర్మన్ గాంధారి నరేందర్‌రెడ్డి, ఉపసర్పంచి బండారు తిరుపతి, ఎపిఎం బాబురావు, ఎఓ మోహన్, కిసాన్ సెల్ అధ్యక్షులు సిద్దిసినాకర్‌రెడ్డి, గంగారెడ్డి, అక్కం స్వామి, భరత్‌తేజ, ఎఎంసి డైరెక్టర్లు నరసింహారెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు రామస్వామి, వివోఏ మౌనిక, సిసిసి భాస్కర్‌గౌడ్, రైతులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**-సర్పంచి కూర మధుసూదన్‌రెడ్డి**

**చిన్నకోడూరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
పోషకాహారాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచి కూర మధుసూదన్‌రెడ్డి సూచించారు. మండల పరిధిలోని గోనెపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం గ్రాడ్యుయేషన్ ప్రోగ్రాం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని చిన్నారులకు విద్యతోపాటు క్రీడల కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అంగన్‌వాడీ సెంటర్‌కు సర్పంచి సహకారంతో పెయింటింగ్ తదితర వాటిని వేయించారు. కూర రాజేందర్‌రెడ్డి సహకారంతో విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ భాగ్య, అంగన్‌వాడీ టీచర్లు తిరుమల, సుజాత, వార్డు సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దుర్గమ్మతల్లి ఆలయ వార్షికోత్సవం

**గుమ్మడిదల ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ దుర్గమ్మ తల్లి ఆలయంలో 10వ వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్ పంతులు చేతులమీదుగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. గ్రామప్రజలు పెద్ద ఎత్తున హాజరై భక్తిశ్రద్ధలతో ప్రార్థనలుచేశారు. గ్రామప్రజానీకం అంతా సుఖశాంతులతో, ఐశ్వర్యంతో వర్ధిల్లాలని అమ్మవారిని వేడుకున్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు అభిషెట్టి రాజశేఖర్, మద్ది సోనీశేఖర్‌రెడ్డి, బి.వరలక్ష్మికృష్ణ, అంజగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, బొర్రా ప్రభాకర్‌రెడ్డి, గిరి ప్రసాద్, సుదర్శన్ పాల్గొన్నారు.

## ఘనంగా ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం




విద్యార్థులకు గ్రాడ్యుయేట్ పట్టాలను అందజేస్తున్న దృశ్యం

**జగదేవ్‌పూర్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
జగదేవ్‌పూర్ మండలపరిధిలోని ఇటిక్యాలగ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో విద్యార్థులు వివిధరకాల సాంస్కృతిక కార్యక్రమాలు చేసి తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను ఆకర్షింపజేశారు. అనంతరం విద్యార్థులకు గ్రాడ్యుయేట్ పట్టాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి సైదులు, మాజీ జడ్‌పిటిసి లక్ష్మారెడ్డిలు హాజరయ్యారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచి దీనా రాజలింగం, ఉపసర్పంచి నరేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నేతి శంకర్, వార్డుసభ్యులు భాస్కర్, స్వామి, ఏఏపిసి చైర్మన్ హంసమ్మ, తల్లిదండ్రులు శ్రావణి, రూప, నవనీత, మమత, భవాని, లావణ్య, నాయకులు రాజు, ఉపాధ్యాయులు నరేందర్, శ్రీనివాస్‌రెడ్డి, మంజుల భవాని, కంరొద్దీన్, అనురాధ, సుశీల తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానిపై ఖర్గే వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

**-బిజెపి పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు**

**హుస్నాబాద్ టౌన్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
పట్టణంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలపై బిజెపి నాయకులు తీవ్రంగా స్పందించారు. బుధవారం బిజెపి పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు మాట్లాడుతూ ఖర్గే చేసిన వ్యాఖ్యలను బిజెపి హుస్నాబాద్ పట్టణశాఖ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని, ప్రధానిని గౌరవించలేని కాంగ్రెస్ నాయకులు ప్రజలను, భారత రాజ్యాంగాన్ని ఎలా గౌరవిస్తారో ఆలోచించాలని కోరారు. వెంటనే ఖర్గే తనవ్యాఖ్యలపై ప్రజలకు క్షమాపణ చెప్పాలని, లేకపోతే రాబోయే కాలంలో దేశ ప్రజలే కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని బత్తుల శంకర్‌బాబు తీవ్రంగా హెచ్చరించారు.

## సర్కార్ తక్షణమే ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

**-నిర్లక్ష్యం చేస్తే రాజీవ్ రహదారి దిగ్బంధం చేస్తాం**
**-చిన్నకోడూరులో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన**



వినతిపత్రం అందజేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**చిన్నకోడూరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
కాంగ్రెస్ సర్కార్ తక్షణమే పొద్దు తిరుగుడు, మొక్కజొన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని నిర్లక్ష్యం చేస్తే రాజీవ్ రహదారి దిగ్బంధం చేస్తామని బిఆర్ఎస్ నాయకులు రాధకృష్ణశర్మ, కామిని శ్రీనివాస్‌లు హెచ్చరించారు. చిన్నకోడూరు మండలకేంద్రంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన మహాధర్నాలో వారు పాల్గొని మాట్లాడారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సలీంకు అందజేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, రైతులు జంగిటి శ్రీనివాస్, కీసర పాపయ్య, కొండం రవీందర్‌రెడ్డి, కామిని ఉమేష్‌చంద్ర, కనకరాజు, రాజిరెడ్డి, యాట సత్యలక్ష్మి యాదయ్య, మధుసూదన్‌రెడ్డి, వేణు, కవిత సంతోష్, స్వామి, పర్శరాములు, శామల దేవయ్య, సరిత హరీష్, పిన్నింటి అబ్బిరెడ్డి, బాలయ్య, రాజశేఖర్‌రెడ్డి, అనిల్, అనంద్ పాల్గొన్నారు.

## మెదక్ మున్సిపాలిటీలో బిఆర్ఎస్‌కు భారీ షాక్

**-ఎమ్మెల్యే రోహిత్‌రావు, హన్మంతరావుల సమక్షంలో భారీ చేరికలు**



కౌన్సిలర్‌కు శాలువా కప్పి పార్టీలోకి స్వాగతిస్తున్న దృశ్యం

**మెదక్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
మెదక్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టిస్తోంది. రాష్ట్ర రాజకీయ ఉద్దండులు, సీనియర్ నాయకులు మైనంపల్లి హన్మంతరావు మార్గదర్శకత్వంలో, యువ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు చొరవతో పార్టీలోకి వలసల వరద కొనసాగుతోంది. బుధవారం నాడు మెదక్ మున్సిపాలిటీ పరిధిలో బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. మైనంపల్లి హన్మంతరావు, ఎమ్మెల్యే రోహిత్‌రావుల సమక్షంలో వార్డు నంబర్ 27 కౌన్సిలర్ అస్తగళ్ల రాణిబాలరాజు కాంగ్రెస్ పార్టీలో అధికారికంగా చేరారు. ఈ చేరికల వెనుక మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్‌గౌడ్ కీలక వ్యూహకర్తగా వ్యవహరించారు. చైర్‌పర్సన్ కె.రాధిక భూపతిరాజ్‌తో కలిసి ఆయన ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. సీనియర్ నేత హన్మంతరావు అనుభవం, ఎమ్మెల్యే రోహిత్‌రావు యువ నాయకత్వం తోడవడంతో మెదక్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేకుండా పోయింది. బిఆర్ఎస్ కోటలో చీలికలు తెస్తూ, కీలక నేతలను కాంగ్రెస్ వైపు మళ్లించడంలో మైనంపల్లి ద్వయం సఫలీకృతమవుతోంది. ఈ పరిణామాలతో నియోజకవర్గంలో రాజకీయ వాతావరణం పూర్తిగా కాంగ్రెస్‌కు అనుకూలంగా మారింది.

## ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశంలో ప్రజాప్రతినిధులు

**హుస్నాబాద్ టౌన్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మించిన గృహాల గృహప్రవేశ కార్యక్రమం బుధవారం హుస్నాబాద్ మున్సిపాలిటీలో ఘనంగా నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డులో షైక్ సలీమబేగం, వసీమలు వారి కొత్త ఇళ్లకు గృహప్రవేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్పర్సన్ దండి లక్ష్మి, మున్సిపల్ కమిషనర్ టి.మల్లికార్జున్, వైస్ చైర్పర్సన్ చిత్తరి పద్మలు హాజరై గృహప్రవేశాన్ని ప్రారంభించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. 2వ వార్డ్ కౌన్సిలర్ బూరుగు లత, 4వ వార్డ్ కౌన్సిలర్ పిల్లి తిరుపతి, 11వవార్డ్ కౌన్సిలర్ పూదరి వరప్రసాద్, 13వవార్డ్ కౌన్సిలర్ బొల్లి శ్రీనివాస్, మాజీ సింగిల్‌విండో చైర్మన్ బొల్లిశెట్టి శివయ్య, మాజీ ఎంపిపి ఆకుల వెంకన్న పాల్గొన్నారు.



ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరిస్తున్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

## అటవీ కళాశాలలో ఘనంగా ధరిత్రి దినోత్సవం

**ములుగు, ఏప్రిల్ 22 (ప్రభాతవార్త):** మండల కేంద్రంలోని అటవీ కళాశాల, పరిశోధన సంస్థ (ఎఫ్‌సిఆర్ఐ) ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రపంచ ధరిత్రి దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. అటవీ కళాశాల, పరిశోధన సంస్థ డీన్ బి.ప్రవీణ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. వలంటీర్లు కళాశాల సమీపంలోని ప్రధాన రహదారి వెంబడి పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించారు. అనంతరం వేసవికాలంలో పక్షుల దాహార్తిని తీర్చడానికి వివిధ ప్రదేశాలలో నీటి తొట్లను ఏర్పాటు చేశారు. అనంతరం జవహర్‌నగర్ డంపింగ్ యార్డు సందర్శించి ఘన వ్యర్థపదార్థాల నిర్వహణ గురించి నేర్చుకున్నారు. ఈ సందర్భంగా డీన్ బి.ప్రవీణ మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగంవల్ల పర్యావరణం, నేల కలుషితమవుతున్నాయని, భవిష్యత్తులో మానవుల మనుగడ సాగించాలంటే ధరిత్రిని రక్షించుకోవడం, పర్యావరణాన్ని కాపాడుకోవడం ఒకటే మార్గం అన్నారు. విద్యార్థులు పర్యావరణ పరిరక్షణలో ముందుండడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎన్ఎస్. శ్రీనిధి తదితరులు పాల్గొన్నారు.

## సాయిరాం ఎన్‌క్లేవ్‌లో మున్సిపల్ మాజీ చైర్మన్ పర్యటన



సమస్యలు తెలుసుకుంటున్న మున్సిపల్ మాజీ చైర్మన్ పాండురంగారెడ్డి

**అమీన్‌పూర్, ఏప్రిల్ 22 (ప్రభాతవార్త):** అమీన్‌పూర్ డివిజన్ పరిధిలోని సాయిరాం ఎన్‌క్లేవ్ కాలనీలోని సమస్యలను తెలుసుకునేందుకు మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి పర్యటించారు. కాలనీలో మౌలిక వసతుల లోపాలను పరిశీలిస్తూ ప్రజలతో మాట్లాడారు. ఈ సందర్భంగా కాలనీవాసులు సీసీ రోడ్డు నిర్మాణంలో ఉన్న లోపాలు, స్ట్రామ్ వాటర్ డ్రెయిన్ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను విన్న తుమ్మల పాండురంగారెడ్డి, పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకునేలా సంబంధిత అధికారులతో చర్చిస్తానని హామీ ఇచ్చారు. కాలనీలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని పేర్కొంటూ, ప్రజలకు ఎప్పుడూ అందు బాటులో ఉంటానన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, డీఈ వెంకటరమణ, ఏఈ సునీల్, మాజీ కౌన్సిలర్ కృష్ణ, కల్పన ఉపేందర్ రెడ్డి, కొల్లూరు చంద్రకళ గోపాల్, మాజీ కోఆప్షన్ సభ్యులు తల్లారి రాములు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రం అందజేత



లబ్ధిదారులకు మంజూరు పత్రం అందిజేస్తున్న కాంగ్రెస్ నేతలు

**కొల్చారం, ఏప్రిల్ 22 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామానికి చెందిన చాకలి ఇందిరా-ప్రభాకర్ దంపతులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాన్ని బుధవారం కొల్చారంలో కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ ఇన్‌చార్జ్ ఆవుల రాజిరెడ్డి, మండల అధ్యక్షుడు మల్లేశంగౌడ్ అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు అల్లి చందు, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు సయ్యద్ అక్రమ్, నాయకులు గోవర్ధన్, బండి మల్లేశం, గోండ కృష్ణ, నాయిని వెంకట నరసింహులు, చౌరిగారి సంతు, అల్లె ఏసమ్మ, చౌరి గారి నర్సింలు, నాగయ్య, ఆశన్న గారి శ్రీశైలం, ఫయాజ్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

**కొండాపూర్, ఏప్రిల్ 22 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని మన్సన్‌పల్లి గ్రామంలో బుధవారం "ఆరైవ్ అలైవ్" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఐ సోమేశ్వరి, సర్పంచ్ రాంచేందర్‌రెడ్డి, గ్రామ పెద్దలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఐ. సోమేశ్వరి మాట్లాడుతూ రోడ్డు భద్రతకు సంబంధించిన ముఖ్యమైన నియమాలను వివరించి, హెల్మెట్ ధరించడం, సీటు బెల్ట్ వినియోగం, వేగ నియంత్రణ, మద్యం సేవించి వాహనం నడపకూడదనే అంశాలపై ప్రత్యేకంగా సూచనలు ఇచ్చారు. ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు. సర్పంచ్ రాంచేందర్‌రెడ్డి మాట్లాడుతూ, ఈ కార్యక్ర మం ద్వారా ప్రజల్లో రోడ్డు భద్రతపై చైతన్యం పెరిగి, ప్రమాదాలను తగ్గిం చడంలో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నవీన్, ఉపసర్పంచ్ శివశంకర్, వార్డ్ సభ్యులు, ఉపాధ్యాయులు, డ్వాక్రా మహిళా సంఘాలు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గే దిష్టిబొమ్మ దగ్ధం

**ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** ఇటీవల ప్రధాని నరేంద్రమోడీపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు పోచారం డివిజన్ బిజెపి ఆధ్వర్యంలో ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జునఖర్గే దిష్టిబొమ్మను అన్నోజిగూడలో బుధవారం దగ్ధంచేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ జాతీయ నాయకుడు నానావత్ బిక్కునాథ్‌నాయక్, నాయకులు సురేశ్‌నాయక్, కోన మల్లేశ్ పాల్గొన్నారు.

## చిన్నారులు అందరినీ బడిలో చేర్పించాలి

### -నిర్ధావెల్లి సర్పంచ్ భాస్కర్ గౌడ్

**కేశంపేట, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** ప్రతి చిన్నారులను బడిలో చేర్పించాలని, విద్య ద్వారానే ప్రతి ఒక్కరికీ బంగారం లాంటి భవిష్యత్తు ఉంటుందని నిర్ధావెల్లి సర్పంచ్ భాస్కర్ గౌడ్ అన్నారు. కేశంపేట మండల పరిధిలోని నిర్ధవెల్లి గ్రామ పరిధిలో గల శ్యామ్‌రావు తండాలో బడిబాట కార్యక్రమం గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని విద్యార్థుల చేరికలను పెంచడం, ప్రతి చిన్నారిని పాఠశాలకు వెళ్లేలా చేయడం చిన్నారులను పాఠశాలలో చేర్పించడం మన అందరి బాధ్యత అని అన్నారు. అనంతరం గ్రామంలో వీధుల గుండా తిరుగుతూ ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, బిలి చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యయులు గీతా, నిర్మల, విజయ్ , అంగన్వాడీ టీచర్స్, వనిజ , సులోచన , జయమని ఆశా వర్కర్లు, కర్ణమ్మ ,వార్డ్‌మెంబర్లు, సీలివేరు చంద్రయ్య, రమేష్ నాయక్ , వెంకటమ్మ మల్లయ్య, యువజన సంఘ సభ్యులు ముత్యాలు, కాజా పాషా, బద్దు నాయక్, పాల్గొన్నారు.

### ఉపాధి హామీ పనులను పరిశీలించిన సర్పంచ్

**కొడంగల్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పర్సాపూర్ గ్రామంలో కొనసాగుతున్న ఉపాధిహామీ పనులను గ్రామసర్పంచ్ కన్నం రాధశ్రీనివాస్‌రెడ్డి పరిశీలించారు. గ్రామ సమీపంలోని ర్యాలపేట చెరువు కట్ట తూము దగ్గర ఉన్న చెట్ల పొదలను చదును చేయడం, తూము వెంట కాలువ పనులు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో బుధవారం గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీశైలం సమక్షంలో సర్పంచ్ రాధశ్రీనివాస్‌రెడ్డి పనులను పరిశీలించారు .కూలీలకు ఎండ నుంచి ఉపశమనం పొందడానికి గ్లూకోజ్ ప్యాకెట్‌లను ఆశ వర్కర్ సుజాత కూలీలకు అందజేశారు. ఈ కార్యమ్రంలో గ్రామ ఉపసర్పంచ్: బెస్త శివమ్మ, వార్డు సభ్యులు, మాజీ గ్రామ అధ్యక్షులు పాల్గొన్నారు.

### ఓటర్ నమోదు సవరణలో బిఎల్ ఓల పాత్ర కీలకం

**కడ్తాల్ ఏప్రిల్ 22, ప్రభత వార్త :** ఓటర్ నమోదు, సవరణ ప్రక్రియలో బిఎల్‌ఓల పాత్ర కీలకమని, ఓటర్ల సవరణల కోసం ఇంటింటికీ వెళ్లి పకడ్బందీగా పని చేయాలని, డోర్ టు డోర్ తిరిగి ఓటర్ మ్యాపింగ్ 100శాతం పూర్తి చేయాలని తాసిల్దార్ జయశ్రీ, బిఎల్ ఓలకు సూచిం చారు. కడ్తాల్ మండల తహశీల్దార్ కార్యాలయంలో ఓటర్ లిస్ట్‌పై బిఎల్‌ఓలకు ట్రైనింగ్ ఇచ్చారు. ఓటర్ జాబితాలో తప్పులను సరిదిద్దేందుకు, డూప్లికేట్ ఓట్లను తొలగించేందుకు ఈ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని తహసిల్దార్ సూచించారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారులు బిఎల్ ఓ లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు



**పూడూరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతోపాటు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం గర్వించదగ్గ విషయమని సర్పంచ్ వీరేష్ పేర్కొన్నారు. మంగళవారం రాత్రి పూడూరు మండలం పరిధిలోని జిల్లా పరిషత్తు పాఠశాల ఆవరణలో ప్రాథమిక, జిల్లా పరిషత్తు పాఠశాలల వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ పాఠశాలలో భాగంగా కంకల్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఇంటర్మీడియట్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు పంపడం సంతోషదాయకమన్నారు. పాఠశాల అభివృద్ధికి తనవంతు కృషిచేస్తానని హామీఇచ్చారు. మండల విద్యాధికారి సాయిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠ శాలల్లో మంచి అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యాబోధన కొనసాగుతుందని వివరించారు. వచ్చే జూన్‌మాసంలో పాఠశాలల పున: ప్రారంభం మొదటి దశలోనే బడిబాటలో భాగంగా ఇంటిం టికి తిరిగి ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించేందుకు కృషి చేస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉచితంగా ఏకరూప దుస్తులు, పాఠ్య, నోటుపుస్తకాలతో పాటు నాణ్యమైన మధ్యాహ్న భోజనం, 10తరగతి విద్యార్థులకు ఎడ్యుకేషన్‌కిట్లు వంటి సదుపాయాలు ఉన్నాయని తెలిపారు. పాఠశాల ప్రధానో పాధ్యాయులు పుష్ప మాట్లాడుతూ పాఠశాలలో ప్రణాళికా బద్ధంగా విద్యాబోధనచేస్తూ, ప్రతి విద్యార్థిపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపడంవల్లనే గతంలో 10వతరగతిలో మంచి ఫలితాలు సాధించామని వివరించారు.

ఈ సందర్భంగా ప్రాథమిక, ఉన్నత పాఠశాలల విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు చూడముచ్చట గా సాగాయి. కార్యక్రమాలకు హాజరైన అతిథులను మెమెంటో ,శాలువాలతో సన్మానించిన ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఎం రవీందర్, మండల బిఆర్ఎస్‌పార్టీ నాయకులు ఎన్ నర్సింలు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యా యులు ఎస్ లక్ష్మణ్, ఉపాధ్యాయులు చిన్నిక్రిష్ణ, ఈశ్వర్‌రావు, ప్రాథమిక, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలల ఉ పాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు

**కడ్తాల్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :**

అలరించిన విద్యార్థుల ప్రదర్శనలు స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన వార్షికోత్సవ సభలో సర్పంచ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు మరియు స్కిట్స్ గ్రామస్తులను, తల్లిదండ్రులను విశేషంగా అలరించాయి.

"గ్రామ అభివృద్ధికి మరియు విద్యార్థుల భవిష్యత్తుకు పెద్దపీట వేస్తున్నాం. ఎమ్మెల్యే గారి సహకారంతో గ్రామంలో మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. సర్పంచ్ హామీనిచ్చారు. కార్యక్రమాల్లో ఎంఈ ఓ నిర్మల, ప్రధానోపాధ్యాయులు రాజు, ఎఈ పరమేష్, ఉప సర్పంచ్ పుట్టి లక్ష్మి మ్మ యాదయ్య, వార్డు సభ్యులు మధు, జంగాయ్య, రాములు, శ్రీను పాల్గొన్నారు. అలాగే నాయకులు సుమన్, రమేష్ నాయక్, శ్రీనివాస్, కృష్ణమాచారీ మరియు సిబ్బంది పరమేష్, ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.





కౌన్సిలర్‌కు శాలువా కప్పి పార్టీలోకి స్వాగతిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతిరాజ్, వైస్ చైర్మెన్ దొంతి నరేష్‌గౌడ్

## మెదక్ మున్సిపాలిటీలో బిఆర్ఎస్‌కు భారీ షాక్

### కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు..

**మెదక్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** మెదక్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టిస్తోంది. రాష్ట్ర రాజకీయ ఉద్దండులు, సీనియర్ నాయకులు మైనంపల్లి హన్మంతరావు మార్గదర్శకత్వంలో యువ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్‌రావు చొరవతో పార్టీలోకి వలసల వరద కొన సాగుతోంది. బుధవారం మెదక్ మున్సిపాలిటీ పరిధిలో బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. మైనంపల్లి హన్మంతరావు, ఎమ్మెల్యే రోహిత్ రావుల సమక్షంలో వార్డు నంబర్ 27 కౌన్సిలర్ అస్తగళ్ల రాణి బాలరాజు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మైనంపల్లి హన్మంతరావు మాట్లా డుతూ, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మైనంపల్లి కుటుంబం పనిచేస్తుందని, తమపై నమ్మకంతో పార్టీలోకి వస్తున్న నాయకులకు, కార్య కర్తలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే రోహిత్‌రావు నాయకత్వంలో నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని ఆయన కొనియాడారు. ఈ చేరికల వెనుక మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్‌గౌడ్ కీలక వ్యూహకర్తగా వ్యవహరించారు. చైర్‌పర్సన్ కె.రాధిక భూపతిరాజ్‌తో కలిసి ఆయన ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. సీనియర్ నేత హన్మంతరావు అనుభవం, ఎమ్మెల్యే రోహిత్ రావు యువ నాయకత్వం తోడవడంతో మెదక్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేకుండా పోయింది. బిఆర్ఎస్ కోటలో చీలికలు తెస్తూ, కీలక నేతలను కాంగ్రెస్ వైపు మళ్లించడంలో మైనంపల్లి ద్వయం సఫలీకృతమవుతోంది. ఈ పరిణామాలతో నియోజకవర్గంలో రాజకీయ వాతావరణం పూర్తిగా కాంగ్రెస్‌కు అనుకూలంగా మారింది.

## మాదక ద్రవ్యాల వినియోగంతో భవిష్యత్తు ఛిద్రం



మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పిస్తున్న అధికారులు, నేతలు

**కుల్కచర్ల, ఏప్రిల్22 ,ప్రభాతవార్త:** మాదక ద్రవ్యాల వినియోగంతో భవిష్యత్తు ఛిద్రమవుతుందని కుల్కచర్ల ఎస్ఐ రమేష్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల బండ వెల్కిచర్ల గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో సర్పంచ్ మడుగు శ్రీనివాస్, మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాలపై అవగాహక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ ..సమాజంలో గౌరవ మర్యాదలు కలిగి ఉండేలా విద్యార్థి దశ నుంచే మంచి అలవాట్లు అవలర్చుకోవాలన్నారు. డ్రగ్ మహమ్మారిని తరిమికొట్టేందుకు విద్యార్థి దశ నుంచి ప్రతి ఒక్కరూ నడుంచిగించాలన్నారు. గంజాయిపై ఉక్కుపాదం మోపుతూ పెద్ద సంఖ్యలో కేసులు నామోదు చేస్తున్నామన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్వహకులు ఆంజనేయులు, చైల్డ్‌ప్రొటెక్షన్ ఆఫీసర్, చైల్డ్‌లైన్ కోఆర్డినేటర్ రాజు నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శరత్ కుమార్, ఉప సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీల కష్టాలు తీర్చాలి

**యువ నాయకుడు కళ్ళు మహేష్ గౌడ్ డిమాండ్**

**ధారూర్, ఏప్రిల్ 22, ప్రభాత వార్త:** ఉపాధి హామీ పథకం అమలులో క్షేత్రస్థాయిలో జరుగుతున్న నిరక్ష్యంపై ధారూర్ మండల పరిధిలోని నాగారం గ్రామానికి చెందిన యువ నాయకుడు కళ్ళు మహేష్ గౌడ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆయన ఉపాధి కూలీల సమస్యలపై మాట్లాడుతూ, పేద కూలీల శ్రమను ప్రభుత్వం అగౌరవపరుస్తోందని విమర్శించారు.

నిరుపేదలు ఎండనక వాననక కష్టపడి పని చేస్తున్నా, చేసిన పనికి వేతనాలు సకాలంలో అందకపోవడం వల్ల కూలీలు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని, వారి కుటుంబాలు గడవడమే కష్టంగా మారిందని మండిపడ్డారు. ముఖ్యంగా పెరుగుతున్న ఎండల తీవ్రత దృష్ట్యా పని ప్రదేశాల్లో కనీస వసతులు కల్పించకపోవడంపై ఆయన ధ్వజమెత్తారు. కూలీలకు తాగడానికి మంచినీరు, విశ్రాంతి కోసం నీడ వంటి సౌకర్యాలు లేకపోవడం వల్ల వారు వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

చట్టం ప్రకారం ఏడాదికి కనీసం 100 రోజుల పని కల్పించాల్సి ఉండగా, క్షేత్రస్థాయిలో అది అమలు కావడం లేదని, దీనివల్ల కూలీలు పని దినాల కొరతను ఎదుర్కొంటున్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

ప్రస్తుతం నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయని, కానీ దానికి అనుగుణంగా ఉపాధి వేతనాలు పెరగకపోవడం వల్ల కూలీలకు ఇస్తున్న అరకొర వేతనం ఏమాత్రం సరిపోవడం లేదని మహేష్ గౌడ్ అభిప్రాయపడ్డారు. తక్షణమే పెండింగ్ వేతనాలను విడుదల చేయడంతో పాటు, పని ప్రదేశాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాన్ని సవరించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కూలీల పక్షాన పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా మహేష్ గౌడ్ హెచ్చరించారు.

## ఖర్గే దిష్టిబొమ్మ దగ్ధం

**మేడ్చల్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :** మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షురాలు జల్లి శైలజ హరినాథ్ ఆధ్వర్యంలో మేడ్చల్ అంబేద్కర్ విగ్రహంవద్ద నిరసన వ్యక్తం చేసి ఖర్గే దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా శైలజ, పలువురు నాయకులు మాట్లాడుతూ , కాంగ్రెస్ పార్టీ జాతీయఅధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలు అత్యంత అనుచితమని తీవ్రంగా విమర్శించారు. దేశ ప్రధానిని ఒక టెర్రరిస్ట్ అని అవమానించడం దేశానికి అవమానకరమని పేర్కొన్నారు. ప్రపంచ దేశాలు భారతదేశాన్ని గౌరవంతో చూస్తున్న నేటి తరుణంలో ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తగదని అన్నారు. దీనిపై ప్రతి భారత పౌరుడు స్పందించాల్సిన అవసరం ఉందని, అనుచిత వాఖ్యలు చేసిన ఖర్గేను వెంటనే కాంగ్రెస్ అధిష్టానం పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు పాతూరి ప్రభాకర్ రెడ్డి, నాయకులు రామన్నగారి శ్రీనివాస్ గౌడ్, చెరువుకొమ్ము శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి జాకట ప్రేమ్ దాస్, ఉపాధ్యక్షులు మైసరి రాజు, సర్వేశ్వర్ రెడ్డి, కార్యదర్శి బండి విష్ణు మూర్తి, సురేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మురలీధర్ గుప్తా, నాయకులు రాఘవరెడ్డి, వంశీధర్ రెడ్డి, మహేష్, చీర్ల సత్యనారాయణ, నాగరాజు, పద్మ, శ్రీపాల్ రెడ్డి, రతన్ రాథోడ్, సందీప్ రెడ్డి, నవీన్ చారి తదితరులు పాల్గొన్నారు.

## మండల ఉపాధ్యాయులకు గుర్తింపు కార్డుల పంపిణీ

**ధారూర్, ఏప్రిల్ 22, ప్రభాత వార్త:** ధారూర్ మండల విద్యాధికారి సమక్షంలో వికారాబాద్‌కు చెందిన మల్లికార్జున బుక్ స్టాల్ సహకారంతో మండలంలోని 160 మంది ఉపాధ్యాయులకు గుర్తింపు కార్డులను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున బుక్ స్టాల్ నిర్వాహకులైన దివ్య, నాగేశ్వర్ రెడ్డి దంపతులను మండల శాఖ తరపున సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎం. చెన్నయ్య మాట్లాడుతూ, ఉపాధ్యాయుల కోసం ఇలాంటి సేవా కార్యక్రమంతో ముందుకు రావడం అభినందనీయమని, భవిష్యత్తులో కూడా మండల విద్యాశాఖకు తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఉపాధ్యాయులకు ఐడి కార్డులు పంపిణీ చేయడం మంచి ఆలోచన అని, ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలకు తమ మండల శాఖ నుంచి పూర్తి ప్రోత్సాహం ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కె. మాణిక్యం, రాష్ట్ర కార్యదర్శి బి. శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు సుదర్శన్, వెంకట్ రెడ్డి, రాఘవేందర్ గౌడ్, శివశంకర్, మండల అసోసియేట్ అధ్యక్షులు బి. శ్రీనివాస్, కార్యదర్శి బుచ్చయ్య, కార్యవర్గ సభ్యుడు నిజమోద్దీన్, ఉపాధ్యాయులు లక్ష్మయ్య, వెంకటేష్, దయాకర్ రెడ్డి, యాదయ్య, సునీత, వనిత, శ్రీలత, విజయలక్ష్మి మ్మ, గోపాల్, సి.ఆర్.పి రవి తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులకు గుర్తింపు కార్డును అందజేస్తున్న మండల విద్యాధికారి చెన్నయ్య

## సేవా దృక్పథంతో మరమ్మతులు చేయించా

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి

**కొందుర్గు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:** పాఠశాల శిథిలావస్థకు చేరడంతో ఉపాధ్యాయులు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు పాఠశాలను అన్ని విధాలుగా సేవా దృక్పథంతోని మరమ్మతులు చేయించాలని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు కృష్ణారెడ్డి అన్నారు. బుధవారము స్థానిక బాలికల ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాలను గత సంవత్సరకాలంగా ఎంతో శ్రద్ధతో పాంశాలను మరమ్మతు చేయించినందుకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎ.కృష్ణారెడ్డిని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వానలు కురుస్తున్న, పెచ్చులు పడుతున్న పాఠశాలలో పాఠాలు చెప్పలేమని, ఇంకా మౌలిక సదుపాయాలు లేవని ఉపాధ్యాయ బృందము తన దృష్టికి తేవడంతో విషయాన్ని శాసనసభ్యుల వారి దృష్టికి తీసుకెళ్ళగా వారు వెంటనే స్పందించి డిఎంఎఫ్ఐ, అమ్మ ఆదర్శ పాఠశాల పథకాల ద్వారా సుమారు పది లక్షల రూపాయలను మంజూరు చేశారని, దాంతో నేను పాఠశాలకు సేవ చేయాలనే దృక్పథంతోని నిధులు రాకున్నా పనులు పూర్తిచేసి పాంశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పించానని ఆయన అన్నారు. ఉపాధ్యాయ బృందం గ్రామస్తులు, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రుల తరఫున ఆయన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయ బృందం కృష్ణారెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి, దళితవాడ పాఠశాల హెడ్మాస్టర్ ఆంజనేయులు, దేవాదాయ చైర్మన్ చేవెళ్ల కృష్ణయ్య, పంచాయతీ కార్యదర్శి సురేఖ, వార్డ్ మెంబర్లు తంగళ్ళపల్లి నవీన్, దుర్గని శీను, సామాజిక కార్యకర్తలు సుధాకర్ గౌడ్, కేకే కృష్ణ, వివిధ పార్టీల నాయకులు బోరిగా నరేందర్, ఏ. మానయ్య, బోయ నర్సింలు, జిబి కృష్ణయ్య, కుమ్మరి గణేష్ తోపాటు ఉప్ప విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**కొడంగల్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని అంజనేయస్వామి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంజనేయస్వామి విగ్రహవిష్కరణ చేపట్టి మూడు సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా గ్రామస్థులు తృతీయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామివారి అభిషేకం, పల్లకిసేవ, హోమం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వ హించిరు. కార్యక్రమానికి కొడంగల్ మున్సిపల్ చైర్మేన్ నందారం ప్రశాంత్, పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు కట్కం శివకుమార్‌గుప్త తదితరులు హజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. బసిరెడ్డిపల్లి చెందిన కృష్ణానంద స్వామి పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు హిందూ ధర్మం ప్రాముఖ్యతపై గ్రామస్థులకు వివరించారు. అనంతరం ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనితపకీరప్ప, మాజీ ఉపసర్పంచ్ ప్రహ్లాద్‌రెడ్డి, ఉపసర్పంచ్ అంజిలప్ప, గ్రామస్తులు దీపక్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, రాములు, నర్సిములు, రవి, వెంకటయ్య, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.



ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న గ్రామస్తులు

## జడ్పి సిఇఒకు సన్మానం

**జిల్లెడు చౌదరిగూడ, ఏప్రిల్ 22,(ప్రభాతవార్త):** రంగారెడ్డి జిల్లా పరషత్ సిఇఒ కృష్ణారెడ్డిని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు శాలువాతో సన్మానించారు. బుధవారం సిఇఒ మండలానికి వచ్చిన సందర్భంగా మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఆయన సిఇఒను కలిసి సన్మానించారు. మండల అభివృద్ధికి తమవంతు సహకారం అందించాలని కోరారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ప్రవీణ్‌కుమార్, తదితరులు ఉన్నారు.

## తహసీల్దార్ కార్యాలయం ముందు సిపిఐ ధర్నా



తహసీల్దార్‌కి వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

**సదాశివపేట, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
పట్టణంలోని సర్వే నెంబర్ 260లోని మగ్దుమ్‌నగర్ కాలనీలో గత 8 సంవత్సరాలుగా పూరిగుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న పేదలకు పొజిషన్ పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్‌చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు బుధవారం ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.తాజుద్దీన్ మాట్లాడుతూ, ప్రభుత్వం ఎన్నికల హామీలను నిలబెట్టుకుని పొజిషన్‌లో ఉన్నవారికి వెంటనే పట్టా సర్టిఫికెట్లు మంజూరు చేయాలని డిమాండ్‌చేశారు. లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజాపోరాటాలు చేపడతామని హెచ్చరించారు. గత ప్రభుత్వం ప్రజా సమస్యలను పట్టించుకోకపోవడంతో ఎదురైన పరిస్థితులు ఈ ప్రభుత్వానికీ వస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు, స్థానిక ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పనులపై అధికారుల పర్యవేక్షణ



ఉపాధి హామీ పనులను పరిశీలిస్తున్న జిల్లా అధికారి శ్రీనివాస్‌రావు

**నర్సాపూర్ రూరల్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
నర్సాపూర్ మండలపరిధిలోని బ్రాహ్మణపల్లిగ్రామంలో ఉపాధిహామీ పథకం కింద కొనసాగుతున్న ఫిష్‌పాండ్ పనులను జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్‌రావు బుధవారం పరిశీలించారు. అలాగే ఎన్‌ఎంఎంఎస్ హాజరు విధానాన్నికూడా ఆయన సమీక్షించారు. ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో కార్మికులకు తగిన నీటిసదుపాయం, మజ్జిగప్యాకెట్లు, చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. పనులు సక్రమంగా నిర్వహిస్తూ కార్మికుల ఆరోగ్యంపై ప్రత్యేకశ్రద్ధ వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎపిఓ అంజిరెడ్డి, ఎఫ్ఎ పోచయ్య, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## టిపిటిఎఫ్ విద్యాసదస్సును జయప్రదం చేయండి

**-గోడపత్రిక ఆవిష్కరణలో జిల్లా అధ్యక్షులు సోమశేఖర్**



గోడపత్రికను ఆవిష్కరిస్తున్న టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమేశేఖర్

**కంది, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
ఈ నెల 30న టిపిటిఎఫ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి విద్యాసదస్సును జయప్రదంచేయాలని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమశేఖర్ పిలుపునిచ్చారు. బుధవారం మండలకేంద్రమైన కందిలోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో విద్యాసదస్సుకు సంబంధించిన గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు సోమశేఖర్ మాట్లాడుతూ విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యల సాధనలో భాగంగా ఈ నెల 30న హైద్రాబాద్‌లోని సుందరయ్య విజ్ఞానకేంద్రంలో నిర్వహించే విద్యాసదస్సుకు ఉపాధ్యాయులు పెద్దసంఖ్యలో చేరుకుని జయప్రదం చేయాలని సూచించారు. విద్యాసదస్సు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విద్యాశాఖ సంచాలకులు నవీన్ నికోలస్, గౌరవఅతిథిగా తెలంగాణ ఉద్యమ జెఎసి నాయకులు ప్రొఫెసర్ కోదండరాంలు హాజరవుతున్నారన్నారు. కార్యక్రమంలో పలు అంశాలపై ఉపన్యసించేందుకు ప్రొఫెసర్లు హరిగోపాల్, కాశీం, జర్నలిస్ట్ కె.శ్రీనివాస్‌లు హాజరవుతున్నారన్నారు. కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి సుమలత, రాష్ట్ర కౌన్సిలర్ కామ్రొద్దీన్, మండలాధ్యక్ష, ప్రధానకార్యదర్శులు సిద్దేశ్వర్, చంద్రమోహన్, నాయకులు నర్సింలు, శ్రీనివాస్, నళిని మధు, మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు ఉపాధ్యాయ సంఘాల వినతి



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న సంఘం నాయకులు

**పాపన్నపేట, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
వేసవిదృష్ట్యా జనగణన శిక్షణతరగతుల సమయాన్ని ఉదయం 8నుండి మధ్యాహ్నం ఒంటిగంటవరకు నిర్వహించవలసినదిగా పాపన్నపేట మండల తహసీల్దార్‌కు వివిధ ఉపాధ్యాయసంఘాల నాయకులు మెమోరాండం సమర్పించారు. అంతేకాకుండా రేపు విద్యాసంవత్సరం చివరిపనిదినం ఉన్నందున రేపటి జనగణన శిక్షణతరగతులను మరుసటిరోజుకు వాయిదావేయాలని కోరారు. కార్యక్రమంలో తపస్ అధ్యక్షులు పైతర దుర్గాప్రసాద్, టిపిటిఎఫ్ అధ్యక్షులు బాలరాజ్, ఎస్‌టియు అధ్యక్షులు ఎల్లం, టిఎస్‌యుటిఎఫ్ ప్రధానకార్యదర్శి ఎండి రఫీ, సభ్యులు ఎం.శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జునఖర్గే దిష్టిబొమ్మ దగ్ధం



మల్లికార్జునఖర్గే దిష్టిబొమ్మను దగ్ధంచేస్తున్న బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి ఓదెల మాణిక్యరావు, పార్టీ శ్రేణులు

**సదాశివపేట, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
ఎన్నికల ప్రచారంలో దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గేకు వ్యతిరేకంగా పట్టణ బిజెపి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల మాణిక్యరావు నాయకత్వంలో పార్టీశ్రేణులు ఖర్గే దిష్టిబొమ్మతో ర్యాలీ చేపట్టి, స్థానిక బస్టాండ్ వద్ద జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. అనంతరం దిష్టిబొమ్మను దగ్ధంచేశారు. కార్యక్రమంలో పట్టణ బిజెపి ప్రధానకార్యదర్శి హోసన్న, మాజీ అధ్యక్షులు శ్రీశైలం, శ్రీనివాస్, కూచిని సతీష్, భవానిప్రసాద్, గొరిల్లా శివలింగం, ఉల్లిగడ్డల నాగు, శేఖర్, విక్రమ్‌రెడ్డి, గొల్లపల్లి శ్రీనివాస్, దారా రాజేష్ పాల్గొన్నారు.

## ఇండియన్ మర్చంట్ నేవీకి ఎంపికైన లస్కరి రామ్‌చరణ్

**పుల్‌కల్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన పుల్‌కల్ గ్రామానికి చెందిన యువకుడు లస్కరి రామ్‌చరణ్ ఇండియన్ మర్చంట్ నేవీకి ఎంపికయ్యాడు. కరీంనగర్ జిల్లా రుక్మాపూర్ చొప్పదండి మండలంలో 5వ తరగతి నుంచి టిఎస్‌డబ్ల్యుఆర్ఎస్ సైనిక్ స్కూల్‌లో ఇంటర్మీడియట్ వరకు లస్కరి రామ్‌చరణ్ విద్యను అందుకున్నాడు. ఇండియల్ మర్చంట్ నేవీ ఉద్యోగం కోసం పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించాడు. ఇంటర్వ్యూ, మెడికల్‌పరీక్షలు పూర్తయ్యాక మే 3న జైపూర్‌లోని ఇండియన్ మర్చంట్ నేవీ శిక్షణకేంద్రంలో సర్టిఫికెట్ వెరిఫికేషన్, కౌన్సిలింగ్‌కు వెళుతున్నట్లు రామ్‌చరణ్ తల్లిదండ్రులు శాంతకుమారి, ఆంజనేయులు తెలిపారు. తమ కుమారుడు ఉద్యోగానికి ఎంపికకావడం ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తంచేశారు. మండలానికి చెందిన యువకుడు ఇండియన్ మర్చంట్ నేవీకి ఎంపికకావడంతో పట్ల మండల ప్రజలు ఆనందం వ్యక్తంచేస్తూ రామ్‌చరణ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశంలో కాంగ్రెస్ నేతలు

**-సొంతింటి కల కాంగ్రెస్‌తోనే సాధ్యం**

**నర్సాపూర్, రూరల్ ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
నర్సాపూర్ మండలం ఇబ్రాహీంబాద్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్ పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసినిరెడ్డికూడా హాజరయ్యారు. కార్యక్రమంలో జిల్లాఅధికారప్రతినిధి గంగాధర్, జిల్లాఉపాధ్యక్షులు అశోక్, జిల్లాకార్యదర్శి రామగౌడ్, సీనియర్‌నాయకులు శ్రీనివాస్‌గౌడ్, రమేష్‌గౌడ్, యాదగౌడ్, శ్రీశైలంయాదవ్, మన్నే శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, కిషన్‌నాయక్, దాడిగా నరేష్, భీమ్, లక్ష్మణ్, అజ్మాత్ తదితర నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మంచినీళ్ల బావి మూసివేతపై గ్రామస్థుల ఆందోళన



పాతబావి మూసివేతపై ఆందోళన చెందుతున్న సర్పంచి, గ్రామస్థులు

**సిర్గాపూర్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన సిర్గాపూర్‌లో వందేళ్ల చరిత్ర కలిగిన మంచినీళ్ల బావిని మెడికల్ జైరామ్ మూసివేస్తున్న తీరుపై గ్రామస్థులు ఆందోళనకు దిగడంతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. గ్రామ పంచాయతీ మంచినీటిబావిని మూసేయొద్దని సూచించినా సదరు వ్యక్తి అవేమీ పట్టించుకోకుండా బావిని మూసేసి స్థలాన్ని కబ్జా చేసేందుకు కుట్రలు పన్నుతుండటంతో గ్రామస్థులు, గ్రామ సర్పంచి సంఘటనాస్థలానికి చేరుకుని బావిమూసే పనులను అడ్డుకున్నారు. ఈసందర్భంగా గ్రామసర్పంచి శ్రీనివాస్‌రావుపాటిల్, పంచాయతీ కార్యదర్శి నవీన్‌రెడ్డిలు మాట్లాడుతూ గ్రామానికిచెందిన బావిని మూసేయడం తగదని హెచ్చరించారు. ప్రభుత్వభూములను, గ్రామానికి సంబంధించిన స్థలాలను కబ్జా చేసేందుకు కుట్రలు పన్నితే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామంలో నెలకొన్న సమస్యకు శాశ్వత పరిష్కారానికి ఉన్నతాధికారులు జోక్యం చేసుకోవాలని గ్రామస్థులు సూచిస్తున్నారు.

## ఆంగ్ల ఉపాధ్యాయురాలు ఎలిసాకు ఆత్మీయ వీడ్కోలు




ఆంగ్ల ఉపాధ్యాయులు ఎలిసాకు వీడ్కోలు పలుకుతున్న దృశ్యం

**చౌటకూరు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన చౌటకూరులోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి పదవీవిరమణ పొందిన ఎలిసాకు బుధవారం ఆత్మీయవీడ్కోలు పలికారు. ఈసందర్భంగా ఎలిసాను తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తహసీల్దార్ నామాల కిష్టయ్య మాట్లాడుతూ ఎలిసా సేవలు విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన బాటలువేశాయని కొనియాడారు. మండల విద్యాధికారి అనురాధ, కృష్ణారెడ్డి, మోహన్‌రెడ్డి తదితరులు ఎలిషాను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. తన పదవీకాలంలో సహకరించిన ప్రతి ఒక్కరికి ఎలిషా కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్టీసి సమ్మెతో ఆగిపోయిన ఆర్టీసి బస్సులు

**-ఆర్టీసి సమ్మెతో డిపోలోనే ఆగిపోయిన ఆర్టీసి బస్సులు**
**-ప్రయాణికులకు తప్పని ప్రయాస**




ఆర్టీసి డిపోలో సమ్మెలో పాల్గొన్న ఆర్టీసి కార్మికులు

**జహీరాబాద్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
ఆర్టీసి కార్మికులు తమ డిమాండ్‌ల సాధనకు బుధవారం ఉదయం నుంచి చేపట్టిన సమ్మెతో బస్సులు డిపోకే పరిమితమైనాయి. ఉదయం కార్మికులు డిపోకు చేరుకుని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ సమ్మెకు శ్రీకారంచుట్టారు. ఆర్టీసి సమ్మె నేపథ్యంలో అద్దెబస్సులతోపాటు ఆర్టీసి బస్సులను పోలీసు బందోబస్తు మధ్య నడిపించేందుకు యత్నించగా కార్మికులు అడ్డుకోవడంతో ఉద్రిక్త పరిస్థితికి దారితీసింది. సమ్మెతో ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడకుండా డిఎస్‌పి సైదానాయక్, సిఐ శివలింగం, ఎస్ఐలు పోలీసు సిబ్బందితో బందోబస్తును నిర్వహించారు.

**డిమాండ్లు నెరవేర్చే వరకు సమ్మె సాగుతుంది: జెఎసి నాయకులు**

తమ న్యాయమైన డిమాండ్లను ఆర్టీసి యాజమాన్యం పరిష్కరించే వరకు సమ్మెను కొనసాగిస్తామని ఆర్టీసి జెఎసి నాయకులు హెచ్చరించారు. ఆర్టీసి కార్మికులతో కలిసి బస్టాండు ఎదురుగా జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. ఆర్టీసి కార్మికులకు సిఐటియు, ఇతరసంఘాల నాయకులు మద్దతును ప్రకటించారు. ఈసందర్భంగా జెఎసి జిల్లా నాయకులు నర్సింలు, గౌతమ్, మాణిక్, జీవన్, హనుమయ్యలు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ చేసిన హామీలను తాము అమలుచేయాలని డిమాండ్‌చేస్తున్నామని, కొత్తగా గొంతెమ్మ కోర్కెలు కోరడంలేదని గుర్తుచేశారు. నూతన పిఆర్సిని అమలుచేయాలని, పాత బకాయిలను చెల్లించాలనే 32డిమాండ్లతో రాష్ట్ర జెఎసి ఆదేశంమేరకు డిపోలో సమ్మెలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్టీసి కార్మికులు ఎంబి స్వామి, ఫయాజ్‌మియా, సుందర్‌రాజ్, సౌజన్య, చతినిభాయి, సోఫియా ఆప్సారి, మోహన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## భారతీనగర్ డివిజన్‌లో పర్యటించిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్

**-సమస్యలను వివరించిన మాజీ కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి**



భారతీనగర్‌లో పర్యటిస్తున్న ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, మాజీ కార్పొరేటర్

**రామచంద్రాపురం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
పటాన్‌చెరు నియోజకవర్గంలోని భారతీనగర్ డివిజన్‌ను బుధవారం జలమండలి సైబరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంతోష్ సందర్శించారు. డివిజన్‌కు చేరుకున్న డైరెక్టర్ సంతోష్‌ను పటాన్‌చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జి వెన్నవరం ఆదర్శరెడ్డి, మాజీ కార్పొరేటర్ వెన్నవరం సింధూ ఆదర్శ్‌రెడ్డిలు పలు సమస్యలను డైరెక్టర్ దృష్టికి తీసుకుపోయారు. జోనల్ కమిషన్ కార్యాలయానికి డైరెక్టర్ సంతోష్, మాజీ కార్పొరేటర్‌తో కలిసి చేరుకుని కమిషనర్ హేమంత్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకుని పాత 40లక్షల నిధులను జలమండలి శాఖకు బదిలీ చేయాలని వినతి చేశారు. కార్యక్రమంలో జలమండలి డిజిఎం శివ, ఎఈ శ్రీకాంత్, విభాగ సిబ్బంది నాయక్, కాలనీ నివాసితులు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**-ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి**



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి, నాయకులు

**శివంపేట, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగంచేసుకోవాలని ఎమ్మెల్యే సునీతారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని చిన్నగొట్టిముక్కల, ఎదుల్లాపూర్ గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే సునీతారెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతారెడ్డి మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రతి ఒక్క రైతు కొనుగోలుకేంద్రాలలో వడ్లు కొనుగోలుచేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి కల్లూరి హరికృష్ణ, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రగౌడ్, సర్పంచులు కల్లూరి హనుమంతరావు, నారాయణరావు, మండల పార్టీ అధ్యక్షులు రమణగౌడ్, రైతురక్షణసమితి జిల్లా గౌరవ అధ్యక్షులు అక్కముళ్ళ మైసయ్యయాదవ్, నాయకులు నాగేశ్వరరావు, యాదగౌడ్, రాజశేఖర్‌గౌడ్, కల్లూరి వెంకటేష్, జగన్‌రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్‌లో చట్టాలపై అవగాహన




కార్యాలయంలో మాట్లాడుతున్న న్యాయమూర్తి సౌజన్య

**ఝరాసంగం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
మండలకేంద్రమైన ఝరాసంగంలోని మండలపరిషత్ కార్యాలయ ఆవరణలో బుధవారం ఏర్పాటుచేసిన సమావేశానికి మండలంలోని ఆయాగ్రామాల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామ ప్రముఖులు హాజరుకాగా, న్యాయమూర్తి సౌజన్య చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ మంజుల, ఎస్ఐ క్రాంతికుమార్ పాటిల్, ఆయాశాఖల అధికారులు, నాయకులు మాలిపటేల్, రజిని, ప్రియపాటిల్ తదితరులు పాల్గొన్నారు.

**కేతకి ఆలయాన్ని దర్శించుకున్న న్యాయమూర్తి సౌజన్య...**

మండల కేంద్రమైన ఝరాసంగంలో పార్వతీదేవి సమేత శ్రీకేతకి సంగమేశ్వర స్వామి ఆలయాన్ని బుధవారం జహీరాబాద్ కోర్టు సీనియర్ సివిల్ జడ్జి సౌజన్య దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న న్యాయమూర్తి సౌజన్యను ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో న్యాయమూర్తి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించగా, అర్చకులు న్యాయమూర్తికి ఆశీర్వచనాలు చేసి శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందచేశారు.

## ఇందిరమ్మ రాజ్యంలోనే నిరుపేదలకు ఇల్లు

**-సర్పంచి పాతూరి దయాకర్‌గౌడ్**

**కొల్చారం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
పోతంశెట్టిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచి పాతూరి దయాకర్‌గౌడ్ కొబ్బరికాయ కొట్టి, రిబ్బన్ కట్ చేసి ఇళ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పులబోయిన నర్సమ్మ, స్వామి సర్పంచి దయాకర్‌గౌడ్‌తో పాటు పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచి గుండు నాని, మాజీ సర్పంచి గడ్డమీది నర్సింలు, గ్రామ సెక్రటరీ అరుంధతి, హౌసింగ్ ఎఈ సుష్మా, టిఎ సుదర్శన్, వార్డుసభ్యులు నాయికోటి మహిపాల్, చాకలి అశోక్, చిట్యాల రవి, జలగం సంతోష్, బుట్ట శ్రీనివాస్, సగినాల రాకేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రధానిపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

**-మెదక్ జిల్లా బిజెపి నాయకులు కోణం విట్టల్**



సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి నాయకులు

**పెద్దశంకరంపేట, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
ప్రధాని నరేంద్ర మోడీపై ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని మెదక్ జిల్లా బిజెపి నాయకులు కోణం విట్టల్ అన్నారు. బుధవారం బిజెపి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ, వెంటనే ప్రధానమంత్రిపై మల్లికార్జునఖర్గే చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్‌చేశారు. ఎన్నికల కమిషన్ వెంటనే అనుచిత వ్యాఖ్యలుచేసిన మల్లికార్జునఖర్గేపై చర్యలుతీసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు శ్రావణ్‌కుమార్, బిజెవైఎం అధ్యక్షుడు బొగడాల కృష్ణ, నాయకులు వెంకయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణాభివృద్ధిలో వార్డుసభ్యుల పాత్ర కీలకం



శిక్షణ తరగతులు నిర్వహిస్తున్న ఇంచార్జి ఎంపిడిఓ చిన్నారెడ్డి

**నార్సింగి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
నార్సింగి మండలకేంద్రంలో బుధవారం రైతువేదికలో నూతనంగా ఎన్నికైన గ్రామ వార్డుసభ్యులకు ఐదురోజులపాటు శిక్షణతరగతులు నిర్వహిస్తున్నట్లు ఇంచార్జి ఎంపిడిఓ చిన్నారెడ్డి తెలిపారు. వార్డుసభ్యులు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిఓ సయ్యద్, శిక్షణ అధికారులు లింగప్ప, ప్రవీణ్‌కుమార్, సోనేశ్వర్ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ అసిస్టెంట్‌పై తహసీల్దార్‌కు ఫిర్యాదు

**పాపన్నపేట, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
పాపన్నపేట తహసీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ వివిధపనులపై తహసీల్ కార్యాలయానికి వెళ్లినవారిపై దురుసుగా, నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తూ, ఇష్టానురీతిగా మాట్లాడుతూ పనులు చేయకుండా రోజుల తరబడి తిప్పుతుందని ఆరోపిస్తూ ఫిర్యాదుచేశారు. సంబంధిత రికార్డు అసిస్టెంట్‌పై తగినచర్య తీసుకోకుంటే జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు వారు వెల్లడించారు.

## రోడ్డుపై ధాన్యం ఆరబోస్తే కఠినచర్యలు

**-ఎస్సై మధుకర్‌రెడ్డి**



రైతులతో మాట్లాడుతున్న పోలీసులు

**శివంపేట, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
రోడ్లపై ధాన్యం ఆరబోస్తే కఠినచర్యలు తీసుకుంటామని ఎస్సై మధుకర్‌రెడ్డి అన్నారు. బుధవారం శివంపేట మండలంలోని పలు గ్రామాలలో రోడ్లపై ధాన్యం ఆరబోసిన రైతులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్సై మధుకర్ రెడ్డి మాట్లాడుతూ రోడ్లపై ధాన్యం ఆరబోస్తే బైకులు స్కిడ్ అయ్యి ప్రమాదాలకు గురవుతారని, రోడ్లపై ధాన్యం ఆరబోసిన వారిపై కఠినచర్యలు తీసుకుంటామని అన్నారు. అదేవిధంగా రైతులకు ప్రభుత్వం కేటాయించిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యం ఆరబెట్టుకోవాలని ఎస్సై సూచించారు. కార్యక్రమంలో పోలీసులు విష్ణువర్ధన్‌రెడ్డి, మహేందర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు తీర్పు కాంగ్రెస్‌కు చెంపపెట్టు

**-ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నరోత్తం**

**జహీరాబాద్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
కాళేశ్వరం ప్రాజెక్టుపై హైకోర్టు ఇచ్చినతీర్పు కాంగ్రెస్‌కు చెంపపెట్టులాంటిదని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై.నరోత్తం అన్నారు. బుధవారం నరోత్తం మాట్లాడుతూ హైకోర్టు తీర్పుతో ప్రభుత్వ కుట్రలు, రేవంత్‌రెడ్డి నిజస్వరూపం బట్టబయలయ్యాయన్నారు. రాజకీయ కక్షసాధింపులకోసం వ్యవస్థలను దుర్వినియోగంచేయడం సరికాదని హితవుపలికారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విషప్రచారం చేసి కెసిఆర్, హరీష్‌రావులపై కక్షతో రేవంత్‌రెడ్డి చేసింది రాజకీయ కుట్ర కాదా అని నిలదీశారు.

**కాళేశ్వరం కేసులో న్యాయం గెలిచింది**
**-మాజీ కౌన్సిలర్ నామ రవికిరణ్**

కాళేశ్వరం ప్రాజెక్టుపై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తాజాతీర్పును ఉద్యమకారుడు, బిఆర్ఎస్ నేత, మాజీ కౌన్సిలర్ నామ కిరణ్ హర్షం వ్యక్తంచేశారు. కమిషన్ నివేదిక ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశించడం న్యాయం గెలిచినట్లేనని పేర్కొన్నారు. కెసిఆర్, హరీష్‌రావులపై రాజకీయ ఒత్తిడి తీసుకువచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కమిషన్‌లను అడ్డుకుని వేధింపులకు పాల్పడిందని విమర్శించారు.

## కెజిబివిని సందర్శించిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**-కళాశాల ఏర్పాటుకు స్థలం సేకరించాలని ఎమ్మెల్యే ఆదేశం**



ప్రిన్సిపాల్ రాజేశ్వరిని వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**మనూర్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని పుల్‌కుర్తిలో గల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను (కెజిబివి) బుధవారం ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి సందర్శించారు. పాఠశాలలో కొనసాగుతున్న మరమ్మతు పనులను ఎమ్మెల్యే నిశితంగా పరిశీలించి పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యను అందుకుంటున్న విద్యార్థినులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ పాఠశాలలో కళాశాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని గుర్తించి సర్వే చేయాలని సబ్ కలెక్టర్ ఉమాహారతి, తహసీల్దార్ విష్ణుసాగర్‌లను ఎమ్మెల్యే ఆదేశించారు. నియోజకవర్గంలో విద్యార్థినులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, సర్పంచులు కె.దిగంబర్‌రెడ్డి, బిరదర్‌దత్తు, సిద్దారెడ్డి, తుకారం, మాజీ ఎంపిటిసి సభ్యులు పోతుల సంగారెడ్డి, నరసింహులు తదితరులు ఉన్నారు.